


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 52 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా..

## ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖ గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు

# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు



- జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు
- మీడియాతో సీఎం చంద్రబాబు
- జగన్ కు చంద్రబాబు కౌంటర్
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లడంపై చంద్రబాబు మండిపాటు
- అక్రమాలు చేసేందుకు పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్న

**స్వర్ణసాగరం ఢిల్లీ,**

వైసీపీ అధినేత జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లడంపై సీఎం మండిపడ్డారు. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారం చేస్తానంటే కుదరదని చెప్పారు. అక్రమాలు చేస్తా... పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తించాలని అన్నారు. రౌడీయిజం చేయడం సరికాదని అన్నారు. ఈ ఏడాది ఎప్పుడూ లేనంతగా మిర్చి రేట్లు పడిపోయాయని చంద్రబాబు చెప్పారు. విదేశాల్లో - మిగతా3లో



ప్రతి జిల్లా కేంద్రాల్లో

## ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

**స్వర్ణసాగరం అమరావతి**

కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతోనే ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అటు వంటి లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బందిని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక, ప్యాక్టరీలు, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని స్వయంగా గమనించిన తదుపరే ఐదుగురు వైద్యులను, నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం - మిగతా3లో



లోక్‌పాల్ జారీ చేసిన

## ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



వెలిగొండ పనులు పూర్తికాకనే

## జాతికి అంకితం చేశారు

ప్రాజక్టు పూర్తికి మరో రూ.4 వేల కోట్లు కావాలి

అదనంగా 2 ఏళ్ల సమయం


జగన్ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తిన జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

**స్వర్ణసాగరం అమరావతి**

వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంద చేసి పటిష్టమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీ శైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, - మిగతా3లో

# ఏపీలో హాట్ పాలిటిక్స్

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు.




**స్వర్ణసాగరం విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. - మిగతా3లో



రైతులకు ఇచ్చిన

## హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

# ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు



1535 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు

ఫిర్యాదులు స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531

ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ విజయానంద్

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా.. ప్రమాణం

**న్యూఢిల్లీ :** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంల హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. పవన్ కల్యాణ్, చంద్రబాబుతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు.. సీఎం రేఖా గుప్తా బిజెపి నుంచి ఢిల్లీకి నాల్గో ముఖ్యమంత్రిగా, కేంద్ర పాలిత ప్రాంతానికి నాల్గో మహిళా ముఖ్యమంత్రి. ఆమె కంటే ముందు బ్రహ్మ ప్రకాష్ యాదవ్, గుర్ముఖ్ నిహాల్ సింగ్, మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పని చేశారు. ప్రకాష్ యాదవ్, నిహాల్ సింగ్, షీలా దీక్షిత్ కాంగ్రెస్ నుంచి సీఎంలు అయితే కేజ్రీవాల్, అతిషి ఆప్ నుంచి ముఖ్యమంత్రులు అయ్యారు. మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ బిజెపి నుంచి సీఎం సీటులో కూర్చొన్నారు. ఇందులో ఒక్క షీలా దీక్షిత్ మాత్రమే మూడు పర్యాయాలు పదవీ కాలంం పూర్తి చేసుకున్నారు. తర్వాత కేజ్రీవాల్ ఒకరు మాత్రమే ఐదేళ్లు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మిగతా వాళ్లు ఎవరూ ఐదేళ్ల కాలం పదవిలో ఉండలేకపోయారు. రేఖ గుప్తా తర్వాత ఇతర క్యాబినెట్ సభ్యులతో ఒఉ వినయ్ కుమార్ సక్సేనా పదవీ ప్రమాణం చేయించారు. రేఖ గుప్తా తర్వాత పర్వేష్ వర్మ ఢిల్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ఆశిష్ సూద్ ప్రమాణ స్వీకారం చేశారు. మంజీందర్ సింగ్ సిర్సా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రవీందర్ సింగ్ ఇంద్రాజ్ కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత కపిల్ మిశ్రా, పంకజ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వారందరి పేర్లను ఈ ఉదయం



ప్రకటించారు. ప్రమాణ స్వీకారం తర్వాత, ప్రతి ఒక్కరి మంత్రిత్వ శాఖలు నిర్ణయిస్తారు. బిజెపి తన మంత్రివర్గంలో జాట్‌లు, పంజాబీలు, పూర్వాంచల్ నాయకులను తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంది.

షాలిమార్ బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నారు. హర్యానాలోని జింద్ జిల్లాలో జన్మించిన ఈమె రెండేళ్ల వయసులోనే కుటుంబంతో కలిసి ఢిల్లీలో స్థిరపడ్డారు. తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగి.1993లో దౌలత్ రామ్ కళాశాలలో చదువుతూ ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులయ్యారు. ంఃఎఖలో చేరారు. అలా వివిధ పదవుల్లో పని చేశారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (ఆజూఐ)కి 1995 నుంచి 1996 వరకు జనరల్ సెక్రటరీగా పని చేశారు. 1996 నుంచి 1997 వరకు అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. 2002లో బిజెపిలో చేరి త్వరగా ఎదిగి భారతీయ జనతా యువ మోర్చా ఢిల్లీ యూనిట్ కార్యదర్శి అయ్యారు. 2005 వరకు ఆ సంస్థ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ఢిల్లీ బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, బిజెపి మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మహిళా మోర్చా జాతీయ ఇన్‌ఛార్జ్‌తో సహా వివిధ పదవులు చేపట్టారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఉన్నారు.2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. 2020లో ఆమె మళ్లీ పోటీ చేసినా అదే ఫలితం వచ్చింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ వార్డు నుంచి విజయం సాధించారు. తరువాత మేయర్ ఎన్నికకు నామినేట్ అయ్యారు. ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ చేతిలో ఓడిపోయారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీటు వచ్చింది. మరోసారి బందన కుమారిపై పోటీ చేశారు. 29,595 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆమెకు ఇద్దరు పిల్లల. కుమార్తె ఆస్ట్రేలియాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. కుమారుడు తమిళనాడులోని వెల్లూరులో ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్నాడు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల ఃఏఖ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ అఓగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ అఓ ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి ఓఒంగా గెలిచినా రేఖా గుప్తా వైపే ఃఏఖ అధిష్టానం మొగ్గుచూపింది.

## ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

**న్యూఢిల్లీ :** విద్యార్థులకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట.ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి

ఉత్తర్‌ప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ. 8 లక్షల 8 వేల 736 కోట్ల 6 లక్షల బడ్జెట్‌ను ఈరోజు సమర్పించింది. ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం. అయితే ఈ బడ్జెట్‌పై ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పెరిగిపోతున్నాయి తప్ప, రైతుల సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయని అఖిలేష్ విమర్శించారు.

**ఈ హామీలు ఏవి..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించారు అఖిలేష్ యాదవ్. బీజేపీ తన మ్యానిఫెస్టోలో రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతులకు నీటిపారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చింది. కానీ ఈ హామీ నెరవేర్చలేదని అఖిలేష్ యాదవ్ అన్నారు. మరోవైపు సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల మిషన్ కోసం రూ. 25 వేల కోట్లను కేటాయించడం. ఈ నిధుల ద్వారా రైతుల మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, ఈ హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని అఖిలేష్ అన్నారు.

**కనీస మద్దతు ధర**

అంతేకాదు రైతుల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం టమోటాలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయలకు కనీస మద్దతు ధర (%మీఞా%) ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకానికి వేల కోట్ల నిధులను కేటాయించామని బీజేపీ ప్రకటించింది. కానీ ఈ పథకం ఇంకా అమల్లోకి రాలేదని అఖిలేష్ గుర్తు చేశారు. అంతేకాదు గత కొన్ని సంవత్సరాలుగా రైతుల సంక్షేమానికి సంబంధించి తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయని ఆరోపించారు.

**జనాభా పరంగా టాప్..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం గురించి మాట్లాడిన బీజేపీ, వారు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు అఖిలేష్. జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం యూపీ. విస్తీర్ణం పరంగా నాల్గో స్థానంలో ఉంది. కానీ తలసరి ఆదాయం పరంగా మాత్రం యూపీ టాప్ 10లో లేదని విమర్శలు చేస్తున్నారు. జనాభా పరంగా దేశంలో చివరి స్థానంలో ఉన్న సిక్కిం, తలసరి వార్షిక ఆదాయం పరంగా మొదటి స్థానంలో ఉందని నివేదికలు చెబుతుండటం విశేషం.

# లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై స్టే

**న్యూ డిల్లీ :** హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. లోక్‌పాల్ ఇచ్చిన ఆదేశాలపై ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేసింది. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిపై వచ్చిన ఫిర్యాదును లోక్‌పాల్ విచారించింది.లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. లోక్‌పాల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చిన కోర్టు.. సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బహిర్గతం చేయొద్దని, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఆదేశించింది. న్యాయమూర్తి పేరును గోప్యంగా ఉంచాలని ఫిర్యాదుదారుడికి స్పష్టం చేసింది. కేసు విచారణను మార్చి 18 వరకు వాయిదా వేసింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013 పరిధిలోకి ఎప్పటికీ రారని స్పష్టం చేశారు.జనవరి 27న, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని లోక్‌పాల్ తన ఉత్తర్వులో లోక్‌పాల్ చట్టం ప్రకారం.. హైకోర్టు న్యాయమూర్తులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. ఓ ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన కేసులో సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి, మరొక హైకోర్టు



న్యాయమూర్తిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లోక్‌పాల్ ఆదేశాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరుపుతున్నది. లోక్‌పాల్ వివరణ సైతం కోరింది.

# పరిష్కారం లభించిన సమావేశాలు ఎందుకు..?

### అధికారుల గైహాజలపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి

**వాకాడు స్వర్ణసాగరం**

పల్లెల్లో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే సర్వసభ్య సమావేశాలు ఆ దిశగా సాగడంలేదని, మూడు నెలలకు ఒకసారి ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రజాసమస్యలకు పరిష్కారం లభించడంలేదని పలువురు నేతలు అసంతృప్తి గళాన్ని వెళ్ళగక్కారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో ఎంపీడీవో అన్నపూర్ణరావు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావలసిన మండల స్థాయి అధికారులు గైహాజరు కావడం ఏమిటని ప్రజా ప్రతినిధుల ప్రశ్నించారు. పల్లెల్లో నెలకొన్న సమస్యలను విన్నవిస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఆ సమస్యలను ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోకుండా అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరించడం సరికాదని, పరిష్కారం లభించని సమావేశాలు నిర్వహించడం ఎందుకని వారు మండిపడ్డారు. ఇకపై సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పట్ల ఆయా శాఖల అధికారులు ఏ మేరకు పరిష్కారం చూపించారో తదుపరి సమావేశంలో తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. మండలంలో అసంపూర్తిగా వదిలేసిన అంగన్వాడీ భవనాలు, గత ప్రభుత్వంలో మంజూరైన రూ.3. 30 కోట్ల ప్రభుత్వాసుపత్రుల నిర్మాణానికి రీటెండర్లు పిలవడం, వంటి ప్రధాన సమస్యల పట్ల ఆయాశాఖల మండల స్థాయి అధికారులు ఉన్నతాధి, కారులకు నివేదించడంలో విఫలమవుతున్నారని కొడవలూరు భక్తవత్సలరెడ్డి అసహనం వ్యక్తం చేశారు.



**మితిమీరిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యం: మారం రెడ్డి కిరణ్ రెడ్డి**

మండలంలో విద్యుత్ శాఖ మితిమీరిన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని వైసీపీ నేత, గంగనపాలెం ఉపసర్పంచ్ డాక్టర్ మారం రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గంగన పాలెం గ్రామంలో ఇప్పటివరకు రెండు వీధులకు విద్యుత్ సౌకర్యం లేదని ఎన్నిసార్లు విన్న వించుకున్నా, ఆ శాఖ అధికారులు స్పందించడం లేదన్నా రు. 2023 తుఫానుకు విద్యుత్ స్తంభాలు దెబ్బతిని వాటి స్థానంలో కొత్త స్తంభాల వేసినప్పటికీ, ఇప్పటివరకు వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, అదేవిధంగా తూపిలిపాలెం గిరిజన కాలనీలో రెండు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కారణంగా ప్రమాదవ శాత్తు ఒకరు మృత్యువాత పడగా, మరొకరు కాళ్లు చేతులు





కోల్పోయినప్పటికీ ట్రాన్స్ఫార్మర్ను మార్చుకుంటా అలాగే వదిలేశారని మండిపడ్డారు. అదేవిధం గా గత ప్రభుత్వం చెత్త సేకరణకు ప్రజలకు పంపిణీ చేయా ల్సిన డస్ట్‌బిన్ ( చెత్త బుట్టలు ) అప్పటి ఎన్నికల కోడ్ కారణం గా ప్రజలకు పంపిణీ చేయలేదని, అప్పటినుంచి దాదాపు ఏడాదిగా ప్రతి సచివాలయంలో డస్ట్ బిన్లు అలాగే వదిలే యడంతో అవి సచివాలయ విధులకు కూడా ఆటంకం కలి గించేలా ఇబ్బందికరంగా ఉంటున్నాయని వాటిని ప్రజలకు పంపిణీ చేయాల్సిందిగా కోరారు.

# నేను మారాను..

**అధికారులు తస్మాత్ జాగ్రత్త**
**అధికార పార్టీ నాయకులారా..**
**నడ మంత్రపు సిరి తో విర్రవీగకండి**
**మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే..**
**బెత్తం దొడ్డుకర్ర అవుతుందని గ్రహించండి**
**జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో..**
**నేదురుమల్లి గాడ్ వ్యాఖ్యలు**

**వాకాడు స్వర్ణసాగరం :**



మంచితనం తప్ప కక్షపూరిత రాజకీయాలు తెలియని నన్ను కూడా ప్రస్తుత రాజకీయాలు మారేలా చేస్తున్నాయి. ఇప్పటివరకు నా తండ్రి జనార్ధన్ రెడ్డి నడిచిన బాటలోనే నడు స్తున్నాను. కానీ నేడు పూర్తిగా మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా తాను కూడా మారక తప్పడం లేదని వైసీపీ వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన ముందుగా వాకాడు అశోక పిల్లర్ సర్కిల్ వద్ద ఉన్న జనార్దన్ రెడ్డి విగ్రహానికి నేదురుమల్లి అభిమానుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలకృష్ణారెడ్డి సేవా క్షేత్రంలో నేదురుమల్లి అభిమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రభుత్వ అధికారులు, అధికారపార్టీ నేతలపై ఘాటు వ్యాఖ్య లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు అధికారుల పక్షపాతిగా ఉన్న నేదురుమల్లి కుటుంబం రూటు మార్చకతప్పడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, వెంకటగిరిలో తమ పార్టీ కార్యకర్త పై మోపిన తప్పుడు కేసుపై న్యాయపరంగా చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారులు జాగ్రత్త పడకపోతే చట్టపరమైన శిక్షలు ఎదుర్కోక తప్పద న్నారు. అదేవిధంగా అధికార పార్టీ నేతలు అధికారాన్ని అనుభవించడంలో తప్పులేదు కానీ, నడమంత్రపు సిరితో రెచ్చిపోతున్నారని, అధికారం ఎల్లవేళలా శాశ్వతంకాదని, ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. జగన్మోహన్‌రెడ్డి విలువ ప్రజలు 8 నెలలోనే తెలుసుకున్నా రని తమ కార్యకర్తలను ఇబ్బంది పెడితే నేడు వారు వాడుతున్న బెత్తం.. రేపు దొడ్డుకర్రవు తుందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఎప్పుడు చాలా సున్నితంగా, వివాదాస్పద వ్యాఖ్యలకు దూరంగా ఉండే నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఒక్కసారిగా ఘాటైన వ్యాఖ్యలు చేయడం పట్ల రామ్ కుమార్ రెడ్డి మాటల్లో మార్పును గమనించిన వైసీపీ కార్యకర్తలు నేదురుమల్లి అభిమానుల్లో ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరీగ మురళి, కొడవలూరు భక్తవత్సలరెడ్డి, కల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, వాకాడు యువనేత పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మా కలం - సామాజిక బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15906
జాతీయ తెలుగు దినపత్రిక



# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు



-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రేట్లు తగ్గాయని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించామని తెలిపారు. ధరల స్థిరీకరణకు ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. కేంద్ర వాణిజ్యశాఖతో మరిన్ని సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు.

గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది అనూహ్యంగా మిర్చి ధరలు పడిపోయాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో ఆలోచించాల్సిన అవసరముంది. మిర్చి రైతులను ఆదుకోవాలి, వారికి మేలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఏ విధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అది కూడా ఐసీఏఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా.. ధర నిర్ణయించే పరిస్థితికొ చ్చారు. సాగు ఖర్చులను రియలిస్టిక్‌గా లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత.. దీనిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ధరల స్థిరీకరణ కోసం ఏం చేయాలో ఆలోచిస్తాం" అని చంద్రబాబు తెలిపారు. జగన్ కోడ్ ఉల్లంఘించారు.. పోలవరం ప్రాజెక్టు గురించి కేంద్రం మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027లోపు

**ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.**

రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ అమలు గురించి కూడా చర్చించాం. వైకాపా ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు.

ఇంటింటికీ నల్లా ద్వారా నీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేం కొత్తగా డీపీఆర్ రూపొందించి జల్‌జీవన్ మిషన్ నిధులు వినియోగించుకుంటాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిగా వినియోగించు కుంటాం. గత ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్ర పథకాల నిధులు వాడుకోలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జగన్.. గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. కోడ్ అమల్లో ఉంది.. రావొద్దని పోలీసులు చెప్పినా వినలేదు. ఈసీ నిబంధనలు పాటించకుండా మరో వైపు భద్రత కల్పించాలని కోరడం కరెక్ట్‌కాదు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు వివిధ వేదికలు ఉన్నాయి అని సీఎం చంద్రబాబు అన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో పోలవరం ప్రాజెక్టు గురించి చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.? జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ని99బిజీటూబ0ఈకొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్.

టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్ల కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్ధాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# ఐఏఎస్ దినేశ్ కుమార్‌ది రాజద్రోహం

**ఎండీగా ఆయన తీరుతో ఫైబర్‌నెట్‌కు రూ.వందల కోట్ల నష్టం**
**ఆ నష్టాన్ని ఆయన నుంచి రికవరీ చేయాలి**
**గత యాజమాన్యంతో కుమ్మక్కు..**
**సంస్థ మూసివేతకు కుట్రలు?**
**తీసేసిన ఉద్యోగులకూ 3 నెలలుగా జీతాలు**
**అధికారుల తీరుతో సంస్థకు రూ.377 కోట్ల 'జీఎస్టీ' జరిమానా**
**ఏపీఎసఎఫఎల్ చైర్మన్ జీవీరెడ్డి తీవ్ర ఆరోపణలు**
**విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ముగ్గురు అధికారుల తొలగింపు**

**అమరావతి**

ఏపీ ఫైబర్‌నెట్‌ను దివాలా తీయించి మూసివేసేందుకు అధికారులు కుయుక్తులు పన్నుతున్నారేమోనని ఆ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ దినేశ్‌కుమార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతూ రాజద్రోహానికి పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. ఫైబర్‌నెట్ ఎండీగా బాధ్యతలు చేపట్టాక సంస్థ ప్రయోజనాలు కాపాడే నిర్ణయం ఒక్కటీ ఆయన తీసుకోలేదని ధ్వజమెత్తారు. ఏనుగులా ఉన్న ఫైబర్‌నెట్‌ను పీనుగగా చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నిరంతరం ఫైబర్‌నెట్‌ను లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తుంటే ఎండీ దినేశ్ కుమార్ మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఆయనతో పాటు పనిచేసే మరో ముగ్గురు సంస్థ నష్టపోయేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆ ముగ్గురు.. ఫైబర్ నెట్ చీఫ్ టెక్నాలజీ అధికారి పప్పు సత్యరామ భరద్వాజ్, బిజినెస్ హెడ్ గంధంశెట్టి సురేశ్, అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్‌ఖాన్‌లను తక్షణమే విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు మరొక్క రోజు కూడా విధుల్లో ఉండడానికి వీల్లేదన్నారు. ఫైబర్‌నెట్‌లో గత యాజమాన్యం హయాంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశిస్తే దినేశ్ కుమార్.. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి సహకరించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దీనిపై తాను జోక్యం చేసుకుని.. విజిలెన్స్ విచారణకు సహకరించకుంటే తీవ్ర చర్యలు తప్పవని సర్క్యులర్ ఇచ్చిన తర్వాత అధికారులు కొంత సహకరిస్తున్నారని చెప్పారు. ఎలాంటి పేమెంట్లు చేయవద్దని విజిలెన్స్ సూచించిన తర్వాత కూడా రూ.60 కోట్లు ఎందుకు చెల్లించారని ప్రశ్నించారు. గత ఏడాది ఆగస్టులో దినేశ్ కుమార్ ఫైబర్‌నెట్ ఎండీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ ఒక్క కనెక్షన్ కూడా పెంచలేదని, పైగా ఉన్న కనెక్షన్లు కూడా పోయేలా సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు.. దినేశ్‌కుమార్ బాధ్యతలు చేపట్టాక సంస్థకు జరిగిన నష్టాలపై సవివరమైన నివేదికను సీఎం చంద్రబాబు, సీఎస్





విజయానంద్‌లకు అందజేస్తానని చెప్పారు.

**3 నెలల క్రితం తీసేసిన వారికి ఇంకా జీతాలు**

తాను చైర్మన్‌గా వచ్చాక ఫైబర్‌నెట్‌లో 400 మందికి పైగా ఉద్యోగులను తొలగించామని, ఆ తొలగించిన వారికి ఇప్పటికీ జీతాలు చెల్లిస్తున్నారని జీవీ రెడ్డి వెల్లడించారు. విధులకు రాని ఉద్యోగులను తీసివేయాలని చైర్మన్‌గా తాను ఆదేశాలిచ్చిన తర్వాత కూడా 3నెలలుగా వారికి జీతాలు చెల్లించడమేంటని నిలదీశారు. జీఎస్టీ అధికారులు ఇచ్చిన నోటీసులకు అధికారులు స్పందించకపోవడంతో సంస్థపై రూ.377 కోట్లు జరిమానా విధించారని.. ఈ విషయాన్ని వారు కనీసం తన దృష్టికి తీసుకురాలేదని, సంస్థపై వందల కోట్ల భారం పడేందుకు దినేశ్ కుమార్, అధికారులు కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భారాన్ని వారి నుంచి రికవరీ చేయాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు. సంస్థకు సంబంధించి ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయకపోవడంతో ఆ విషయం తెలుసుకుని ఇటీవల తాను అప్రమత్తం చేశానని దాంతో రూ.30 కోట్ల మేర సంస్థకు ఆదా అయిందని చెప్పారు. తాను జోక్యం చేసుకోకుంటే ఈ డబ్బులు కూడా బూడిదలో పోసిన పన్నీరయ్యేవని తెలిపారు.

**సంస్థను మూసేస్తే..?**

గత యాజమాన్య హయాంలో జరిగిన అక్రమాలపై కేసులు లేకుండా చేసేందుకు ఏకంగా సంస్థనే మూసివేసే కుట్ర చేస్తున్నారా అన్న అనుమానాన్ని జీవీ రెడ్డి వ్యక్తం చేశారు. గత యాజమాన్యంతో ప్రస్తుత అధికారులు కుమ్మక్కయారన్న సందేహం కలుగుతుందని అన్నారు. అది రాజద్రోహమేనని తేల్చిచెప్పారు. ఫైబర్‌నెట్‌కు గతంలో 12 లక్షల కనెక్షన్లు ఉండేవని ఇప్పుడది నాలుగున్నర లక్షలకు పడిపోయిందని ఆయన తెలిపారు. ప్రస్తుత అధికారుల తీరు చూస్తేంటే అవి కూడా పోతాయేమోనన్న భయం వెంటాడుతోందని అన్నారు. ఫైబర్‌నెట్ ఎండీగా బాధ్యతలు చేపట్టాక దినేశ్‌కుమార్ ఒక్క కనెక్షన్ కూడా పెంచలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తొలగించిన ఎంఎసవోలు కాళ్లరిగేలా తిరుగుతున్నా వారిని కలిసేందుకు కూడా దినేశ్ కుమార్ సమయం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తామే సెట్‌టాప్ బాక్సులు సమకూర్చుకుని కనెక్షన్లు తెచ్చుకుని నడుపుకొంటామని వారు చేసుకుంటున్న విజ్ఞాపనలు వినే సమయం కూడా ఆయనకు లేదని మండిపడ్డారు. వారికి అవకాశం ఇవ్వాలని తాను స్వయంగా సూచించినా అధికారులు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. సంస్థను సక్రమంగా నడిపితే రూ.2వేల కోట్ల టర్నోవర్ జరుగుతుందని కానీ 200 కోట్ల బిజినెస్ కూడా చేసే పరిస్థితి లేకుండా దీనిని తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

**అమరావతి :** ఇంటర్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. పరీక్ష ఏర్పాట్లపై గురువారం ఆయన కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈసందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతులు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు,నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మరియు ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు.పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు. వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక వస్తువులేవీ అనుతించ కూడదని స్పష్టం చేశారు.తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలను సిసిటివి కవరేజ్ తో అనుసంధానించి చీఫ్ సూపరింటిండెంట్ ఆ సిసి కమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్సకై 108 అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరింటిండెంట్,డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, సిపిలు,డిఇఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రాల్లో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

-మొదటిపేజీ తరువాయి

పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వల్ల ఆ ఆసుపత్రిలో ఓ.పి. గరిష్టంగా 50 కూడా లేదని, అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓ.పి. 170 కి పెరిగిందనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి వైద్యులు విధుల ప్లట ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఆ ఆసుపత్రిలో చాలా మంచి వైద్య సేవలు అందజేయడం జరుగుచున్నదని, అక్కడ ఓ.పి. దాదాపు 350 దాకా ఉందన్నారు. గత ప్రభుత్వం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాకినాడ ఇ.ఎస్.ఇ. ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు, సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని, ప్రస్తుతం ఉన్న 78 డిస్పెన్సరీలకు అదనంగా మరో 18 డిస్పెన్సరీలను తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ పెట్టే యోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఏడాది కాలంలో ఐ.పి. హోల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కేవలం తొమ్మిది మాసాల కాలవ్యవధిలోనే అమరావతిలో 500 పడకల ఇ.ఎస్.ఐ. సెకండరీ కేర్ ఆసుపత్రితో పాటు ఇ.ఎస్.ఐ. మెడికల్ కళాశాలను మరియు 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇ.ఎస్.ఐ.సి. డైరెక్టర్ జనరల్ కు పంపడం జరిగిందన్నారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకల సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు. తద్వారా 97 రెగ్యులర్ పోస్టులు, 94 అవుట్సోర్సింగ్ పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్ ఏర్పాటు చేయడం చేస్తామన్నారు. ఇ.ఎస్.ఐ. సంచాలకులు ఆంజనేయులు సమావేశంలో పాల్గొన్నారు.

## వెలిగొండ పనులు పూర్తికాకనే జాతికి అంకితం చేశారు

-మొదటిపేజీ తరువాయి

ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించా ల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే ఖర్చు చేశారని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అప్ డేట్ కానీ సర్వర్లు.. అవస్థల్లో జనాలు

**విజయవాడ :** వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలన్నీ అందిస్తున్నామని చెప్పుకునే ఏపీలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సర్వర్లు మొరాయిస్తుండటంతో జనానికి చుక్కలు కనిపిస్తున్నాయి.బుధవారం గంటల పాటు సర్వర్లు నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి.దీంతో క్రయ, విక్రయాల కోసం వచ్చిన వారికి చుక్కలు కనిపించాయి. ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవలు జనానికి చుక్కలు చూపిస్తున్నాయి. ఎప్పుడు అందుబాటులో ఉంటాయో, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియని పరిస్థితిలో ఆ శాఖ నడుస్తోంది. బుధవారం ఉదయం సరిగ్గా రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యే సమయానికి సర్వర్లు ఆగిపోయాయి. దీంతో క్రయ, విక్రయాలు, ఇతర రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తప్పలేదు. ఐదు పది నిమిషాల్లో సర్వర్లు అందుబాటులోకి వస్తాయని

# చంద్రప్రభ వాహనం పై వాల్మీకేశ్వరుని చిద్విలాసం

నాగలాపురం -స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 20:

నాగలా పురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవలు అంగరంగ వైభవంగా జరుగుతోంది.అందులో భాగంగా మూడవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ,10 గంటలకు శ్రీ పార్వతీ,పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం,సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ,పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి,శ్రీ మరగదాంబిగా అమ్మవారికి,శ్రీ దాంపత్య దక్షిణామూర్తి కి, శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం 7 గంటలకు చంద్ర ప్రభ వాహనం పై శ్రీ పల్లికొండేశ్వర స్వామిని, పల్లకి వాహనంలో శ్రీ మంగళా దేవిని అధీష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు,స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి,వివిధ రకాల హారతులు సమర్పించారు.రాత్రి 8 గంటలకు వేదమంత్రోత్సరణలు, మంగళ వాయిద్యాలు, కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ చంద్ర ప్రభ వాహనంలో స్వామి,పల్లకిలో అమ్మవారులు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.చంద్ర ప్రభ సేవ ఉభయదారుగా సత్యవేడుకు చెందిన శ్రీ పల్లికొండేశ్వరాలయ మాజీ చైర్మన్ వి.ఎన్.పరమశివం, వి.ఎన్.తిరునీలకంఠం కుటుంబ సభ్యులు వ్యవహరించారు.గ్రామోత్సవంలో కోలాట భజనలు,చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులకు కనువిందు చేసింది. ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుద్దీపాలంకరణలు ,దేవతా మూర్తుల విద్యుత్ కటౌట్ లు భక్తులకు ఆకర్షణగా నిలిచింది. శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ లత,సిబ్బంది పర్యవేక్షించారు



# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 20



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామానికి గురువారం 3:30 గంటల సమయంలో సిబ్బందితో వెళుతుండగా కాచవారి గూడెం స్టేజ్ వద్ద లింగగిరి వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ ఐ ముత్తయ్య తెలిపారు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ ముత్తయ్య హెచ్చరించారు.

# విజన్ 2047 ప్రణాళికలు సిద్ధం

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రారంభమైన పి4 సర్వే అందులో భాగంగా ఇందిరానగర్ లో పి4 సర్వే.పాల్గొన్న ఎంపీడీఓ ప్రసాద్.వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ పంచాయతీ లో పి4 సర్వే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్,ఏఎస్ఓ,ఈఓపిఆర్డి చిరంజీవి,డిజిటల్ అసిస్టెంట్ యామిని పాల్గొన్నారు. పి4 సర్వే ఏ పథకంకు వర్తించినది కాదు. సేకరించిన డేటా ఆధారంగా, గృహ వినియోగ నిర్వహణ, ఇంటి అవసరాలకు అనుగుణంగా ప్రయివేట్ రంగంతో కలిసి ప్రత్యేక ప్రాజెక్టులు అమలు చేయబడుతాయి. అంతే కాకుండా ప్రభుత్వం సమర్ధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఖచ్చితమైన డేటా అందించడం కొఱకు ఉపయోగపడుతుంది.వలస వారిని గుర్తించవచ్చు.వ్యవసాయ భూమి కలిగిన వారు, వ్యవసాయ కూలీలు, పెన్షన్ పొందుతన్న వృద్ధులు, అద్దె ఆదాయం పొందుతున్న వారిని గుర్తించవచ్చు. కచ్చా ఇల్లు, పక్కా ఇల్లు గుర్తించడం జరుగుతుంది.ఆస్థి యాజమాన్యం, పట్టణ ఆస్తులు, వానిజ్యేతర నాలుగు చక్రాల వాహనాలు, త్రాగూనీటి అందుబాటు, విధ్యుత్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష ధ్రువీకరణ చేయవచ్చు.ల

# బంగారుపాళ్యం మండలం లో ఎం డి యు లు గ్రామాల్లో ప్రజలకు రేషన్ బియ్యం అందించాలి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 20



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం లోని 14 ఎం డి యు వాహనదారులు వారి వారి పరిధిలోని రేషన్ షాపులోని బియ్యాన్ని గ్రామాల్లో ప్రజలవద్దకు పోయి రేషన్ బియ్యం అందించాలని బంగారుపాళ్యం తహసీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు సంక్రాంతిపల్లి టిడిపి యువ నాయకుడు హరి సర్పంచ్ రమేష్ పిర్యాదు మేరకు తహసీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1 వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రతి ఒక్క ఎం డి యు వాహనదారుడు గ్రామాల్లోని ప్రజలకు నిత్యావసర రేషన్ సరుకులు అందించాలని సూచించారు

# పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రికి సన్మానం



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 20

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులతో వరుసగా మూడోసారి హుజూర్ నగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన చప్పిడి సావిత్రిని కాంగ్రెస్ పార్టీ మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు.చప్పిడి సావిత్రి మూడోసారి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా మహిళలు,పార్టీ శ్రేణులతో పాటు అనుబంధ సంఘాలు,ఆ ప్తులు,హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా చప్పిడి సావిత్రి మాట్లాడుతూ మూడుసార్లు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనను నియమించి ఒక దళిత మహిళను గౌరవించిన ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిలదే అని కొనియాడారు.

# 8 కిలోల గంజాయి పట్టివేత



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం ఆంధ్ర సరిహద్దు మాధవపాకం మార్గం వద్ద స్థానిక పోలీస్ అధికారులు 8 కిలోల గంజాయి,మొబైల్ ఫోనుతో పాటు నిందితుడు బాలమురుగన్(43)ను అరెస్ట్ చేశారు.నిందితుడుతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని గురువారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి మాట్లాడుతూ మాదర్పాకం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టమన్నారు.ఎర్రటి బ్యాగును చేతిలో పెట్టుకొని అక్కడ ఓ వ్యక్తి తిరుగుతుండగా అనుమానంతో దగ్గరకు పిలిపించుకొని తనిఖీ చేసామన్నారు.దీంతో ఎర్రటి బ్యాగ్లోని గంజాయి బయటపడింది అన్నారు.ఈ నేపథ్యంలో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేసామన్నారు. వైజాగ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి సత్యవేడు మీదుగా చెన్నైకు వెళు న్నట్టు విచారణలో తేలింది అన్నారు. పైగా నిందితుడు బాలమురుగన్ పాండిచ్చేరికి చెందిన వాసిగా గుర్తించామన్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 80000 రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి పేర్కొన్నారు.కాగా నిందితుడు బాలమురుగన్పై వైజాగ్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసులు నమోదయిందన్నారు. గంజాయిని అక్రమంగా తరలించిన,వినియోగించిన చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి మత్తులో పడి యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

# ప్రమాద బీమా పాలసీ పెంపు

స్వర్ణ సాగరం సత్యవేడు



తిరుపతి జిల్లా సత్యవేడు స్టేట్ బ్యాంక్ మేనేజర్ వాకాటి హరిష్భారతీయ స్టేట్ బ్యాంకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని తీసుకోవడం వల్ల పాలసీదారులకు ప్రమాదం సంభవిస్తే నామినీకి బీమా సొమ్ము అందడంతో వారి కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందుతుందని చెప్పారు. వెయ్యి రూపాయలు ఎస్బిఐ ఇన్సూరెన్స్ ప్రీమియం పాలసీని రెండు వేలు కు విస్తరించిన నేపథ్యంలో ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు.ఏడాదికి రెండు వేలు రూపాయలు ప్రీమియం చెల్లించి ఎస్బిఐ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని తీసుకుంటే నలభై లక్షల రూపాయలు బీమా చెల్లించడం జరుగుతుందన్నారు.బీమా తీసుకున్న పాలసీ దారులు రోడ్డు ప్రమాదంలో కానీ,కరెంట్ షాక్,వరదల వల్ల,పాము కాటు వల్ల, తేలుకాటుతో మరణం సంభవిస్తే ఎస్బిఐ వ్యక్తిగత ప్రమాద పాలసీ వర్తిస్తుందని ఆయన వివరించారు. దీనివల్ల నామినిదార్లకు నలభై లక్షల రూపాయలు ప్రమాద బీమా సొమ్ము ఎస్బిఐ చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు.అయితే పాలసీదారులకు ప్రమాదం సంభవిస్తే మరణ ధ్రువీకరణ పత్రం,పోస్టుమార్టం రిపోర్ట్,ఎఫ్ఐఆర్ వంటి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉందన్నారు.ఈ ప్రమాద బీమా పాలసీని తీసుకోవడానికి వయస్సు 18 నుంచి 70 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులు అన్నారు. పైగా ప్రీమియం వంద రూపాయలు చెల్లించి కూడా రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా పొందే అవకాశం కూడా ఎస్బిఐ పాలసీల్లో ఉందన్నారు.ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# జనసేన యువనేత జన్మదిన సంబరాలు..

పెళ్లకూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20.




జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మల్లం విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను చెంబెడులో గురువారం రాత్రి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మధ్య అట్టహాసంగా నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ అతి తక్కువ సమయంలో మండల అధ్యక్ష పదవి దక్కించుకున్న యూత్ ఐకాన్ విజయ్ కుమార్ కు ఆ పార్టీ నేతలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఓజిలి మండల జనసేన అధ్యక్షులు గోపి, దామెర ప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, మస్తాన్ రెడ్డి, మల్లి రెడ్డి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందీప్, వేణు,బాబి, వంశీ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ దౌర్జన్యాల నుండి పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం....



డి సి సి బి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి...

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 20.

అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న ఆగడాలు, దౌర్జన్యాలు, దాడుల నుండి వైకాపా కార్యకర్తలను కాపాడుకుంటామని డి సి సి బి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెళ్లకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఎస్ఐ నాగరాజును కలిసి అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలను పూర్తిస్థాయిలో పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వస్తున్నప్పటికీ చట్టపరమైన చర్యలు లేనందువల్ల అధికార పార్టీ నాయకుల ఆగడాలు హెచ్చు మీరుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కొందరు రెచ్చగొట్టే దోరణితో వ్యవహరించడం వల్ల గ్రామాల్లో వివాదాలు జరుగుతున్నట్లు వివరించారు. దాడులకు, రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకులపై వెంటనే ఫిర్యాదు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి , నాయకులు బాలసుబ్రమణ్యం, మోహన్ రెడ్డి, మోహన్, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పీజీ సెట్ రద్దు చేయాలి



పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలి

జై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షులు భార్గవ్ సాయి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20

రాష్ట్రవ్యాప్తంగా ఏపీ పీజీ సెట్ ను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి ఉద్యమ కార్యాచరణలో భాగంగా తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కుజై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షులు భార్గవ్ సాయి వినతి పత్రం అందజేశారుదీంతోపాటు పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల సమక్షంలో మంత్రికి సూచించారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు

# ఘనంగా నూకతోటి రాజేష్ పుట్టిన రోజు వేడుకలు..

నాగలాపురం-స్వర్ణ సాగరం:ఫిబ్రవరి 20:



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త జనంలో నేను జనం కోసం నేను అనే వ్యక్తి ప్రజల కోసం పాటుపడుతున్న డైనమిక్ నాయకుడు నూకతోటి రాజేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు అపరంజిరాజు,సర్పంచ్ చిన్నదొరై సుధా ఆద్వర్యంలో నూకతోటి రాజేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు కేకు కత్తరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జగదీశ్ రెడ్డి,వైస్ సర్పంచ్ సునీత హరి,పట్టణ అధ్యక్షుడు ఎల్ సురేష్,వెంబక్కం ఎంపీటీసీ రాజా, మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఏలుమలై,మాజీ వైస్ ఎంపీపీ విశ్వనాథరెడ్డి,ఎంపిటిసి అభ్యర్థి సుకుమార్,మాజీ పాఠశాల చైర్మన్ దేశన్, నాయకులు,అలాగేషన్,ధనరాజ్,వార్డ్ మెంబెర్ ప్రకాష్,శివకుమార్ సురేష్,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నందు కనీస సౌకర్యాలు కల్పించండి ఎంపీడీవో నాగరాజు



పూతలపట్టు స్వర్ణసాగరం ఫిబ్రవరి 20 :

గ్రామపంచాయతీ నందు కనీస సౌకర్యాలు పంచాయతీ కార్యదర్శులు కల్పించండి అని ఎంపీడీవో నాగరాజు తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు కార్యదర్శులకు ఏర్పాటుచేసిన పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల అవగాహనపై ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలందు నీరు. మరియుఉపాధి .పారిశుద్ధ్యము. వీధిలైట్లు . మురికి కాలువలు సిమెంట్ రోడ్డు ఈ కనీస సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా మండలములో 25 గ్రామ పంచాయతీల గాను 16 ఎస్ డబ్ల్యూ పిసి చెత్త నుండి సంపద కార్యక్రమం చేపడుతున్నారన్నారు మిగిలిన ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు స్థల పరిశీలన పరిశీలించాలన్నారు మార్చి లోపల మిగిలిన ఎస్ డబ్ల్యూ పిసిలు నిర్మించాలన్నారు గ్రామాలలో నాడా ఫిట్స్ ఏర్పాటు చేసి అందులోను కూడా తడి సత్తా వేయాలన్నారు వాటర్ ట్యాంకుల దగ్గర ఇన్ లైన్ క్లోరినేషన్ లేని చోట ఏర్పాటు చేయాలన్నారు ప్రతి గ్రామంలోనూ డ్వాక్రా సంఘాల మహిళలకు పాఠశాల విద్యార్థులకు పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించుటకు అవగాహన కల్పించాలన్నారు పాంప్లెట్ ల ద్వారా ఆటోల పబ్లిషెడ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసులు పి ఆర్ ఏ ఈ మరియు సర్పంచులు ఎంఎస్ మనీ .రామ తులసి .పద్మజ రాణి. బాబు నాయుడు. చంద్ర. పంచాయతీ కార్యదర్శులు రమణ .ఖాన్. జరీనా. శ్రీదేవి. హేమలత .లక్ష్మి .రజిని. రవి తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ కార్యకర్తగా అభినందనలు అందుకున్న పూరీమిట్ల కుమారి




స్వర్ణసాగరం కేవీబీ పురం:

తిరుపతి నియోజకవర్గ పర్యటనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ లతో పాటు బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పూరీమిట్ల కుమారిని అభినందించారు.మరియు 49 వ డివిజన్ అధ్యక్షులు పూరీమిట్ల రాణి ఉత్తమ కార్యకర్తలు గా గుర్తించి అభినందించారు ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసేందుకు ఐకమత్యంగా కృషి చేయాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఎవరు అంకితభావంతో పనిచేశారో తెలుసుకుని వారికే పదవులు ఇస్తామన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆదేశించారు.

# స్వామివారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ శ్రీలంక దినకర్

కానిపాకం, ఫిబ్రవరి 20 స్వర్ణ సాగరం



స్వామివారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ శ్రీలంక దినకర్. కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ శ్రీలంక దినకర్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, ఐరాల ఎమ్మార్వో, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి భవాని ప్రసాద్

కాణిపాకం ,ఫిబ్రవరి 20 స్వర్ణ సాగరం



గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి భవాని ప్రసాద్. కాణిపాకం శ్రీ వారి సిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ భవాని ప్రసాద్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గుడిపాల మండలంలో రూ.6.12 కోట్లతో అభివృద్ధి పనులు





## మూడవరోజు కొనసాగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

## గ్రామాలకు సిమెంట్ రోడ్ల శోభ

## పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

స్వర్ణసాగరం, గుడిపాల :

గుడిపాల గ్రామీణ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఎనిమిది నెలల్లోనే గుడిపాల మండలంలో రూ.6.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఉదయం కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి గుడిపాల మండలం బొమ్మసముద్రం గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని, రూ.10 లక్షల విలువైన రెండు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గుడిపాల మండలంలోని అన్ని గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన విద్యా వ్యవస్థను తీసుకొస్తున్నామన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో గుడిపాల మండలంలో ఇప్పటివరకు 29 సిసి రోడ్లు, ఏడు సచివాలయం, రైతు భరోసా కేంద్ర భవనాలు, రెండు ప్రహరీలు పూర్తి చేసి ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో భాగంగా కొత్తూరు, గొల్లమడుగు, పానాటూరు, వసంతాపురం, చీలాపల్లి, పేయనపల్లి, బసవపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు, చీలాపల్లి, బసవపల్లిలో రైతు భరోసా కేంద్రాలు, శ్రీరంగంపల్లిలో ప్రహరీ, చీలాపల్లిలో గ్రామ సచివాలయ భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జీజేయం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, సాంబశివ నాయుడు, బాలాజీ నాయుడు, ఎంపీడీవో శివరాజ్, తహశీల్దార్ జయంతి, డీఈలు నవీన్, ప్రసాద్ నాయుడు, నాయకులు అనిల్, హేమాద్రి నాయుడు, జి హరి ప్రసాద్ నాయుడు, ఎంపిటిసిలు, సర్పంచులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ వారిచే పుతలపట్టు పిహెచ్ సిలో అదనపు సౌకర్యాలు.



పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20

పూతలపట్టు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం లయన్. ఎంవీ. శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ మరియు డైరక్టర్ ఎంవీ కేశవ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి దాతృత్వం తో ఆరు లక్షల రూపాయల ఖర్చు తో ఉచితంగా ఫార్మసీ స్టోర్ రూమ్, మీటింగ్ హాల్, మినీ స్టోర్ రూమ్, లేడీస్ వాష్ రూమ్ గ్రానైట్ ఫ్లోరింగ్, గ్రానైట్ బల్లలతో అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్. చంద్ర రెడ్డి లయన్. సుధా లయన్. సౌమ్య లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ అధ్యక్షులు లయన్. ఎంవీ. శ్రీధర్ రెడ్డి జోన్ చైర్ పర్సన్ భాస్కర్ సెక్రెటరీ ప్రభాకర్ , ట్రెషరర్ జమీర్, లయన్. శ్రీనివాస్ మూర్తి, వైస్ ప్రెసడెంట్, లయన్. మళ్ళీ ఆచారి, లయన్, జయ చంద్ర, లయన్. రాము, లయన్. టెస్లా ప్రకాష్, లయన్. లతా మల్లి, లయన్, రఫ్ఫీ, ఎంపీడీవో నాగరాజ ఆరోగ్య శ్రీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్. సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా కృష్ణ నాయక్ చేనేత వస్త్ర పరిశ్రమ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా నియామకం

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 20



తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్ నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు.పదవి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి మూడేళ్లపాటు కృష్ణ నాయక్ కొనసాగుతారు.తనపై నమ్మకంతో తన నియమానికి సంహరించిన రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి,అడ్వకేట్ జనరల్,అడిషనల్ అడ్వకేట్ జనరల్ లకు ప్రతి ఒక్కరికి కృష్ణ నాయక్ కృతజ్ఞతలు తెలియజేసారు.

# వి కోటపుష్పపల్లకి విజయవంతం చేయండి... సీ.ఐ సోమశేఖర్ రెడ్డి



వి.కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 20:-

చిత్తూరు జిల్లా వికోట మండలం పట్టణంలో నడి ఒడ్డున వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి సేవ ప్రతి ఏటా ఎంతో ఘనంగా జరుపు కుంటున్నారు. ఈ సంవత్సరం కూడా అలాగే ఘనంగా జరుపుకోవాలని మన వి.కోట పట్టణ సీఐ సోమశేఖర్ రెడ్డి కొన్ని ప్రత్యేక నిబంధనలతో పల్లకి సేవ జరిపించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీ.కోటలో జరగబోవుపుష్ప పల్లకి సందర్భంగా వికోటలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అడుగడునా సీసీ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని అల్లరి మూకలుహద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ మణికంఠ చెందోలు, డీ ఎస్పీ ప్రభాకర్ ల ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు పట్టణమునందుట్రాఫిక్ మళ్లింపు జరుగుతుంది కావున ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని పోలీసువారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలన్నారు. కుప్పం వైపు నుంచి వచ్చే వాహనాలు వైఎస్సార్ సర్కిల్ నుంచి పత్రపల్లి వైపుగా వెళ్లి కొత్త హైవే మీదుగా ప్రయాణించి కస్తూరినగరంకు చేరుకోవాలి. పలమనేరు వైపు నుంచి వచ్చే వాహనాలు అంబేద్కర్ సర్కిల్ నుంచి బైరుపల్లి క్రాస్ మీదుగా వెళ్లి పాతూరుఅన్నవరం క్రాస్ –వైపు వెళ్లాల్సి ఉంటుంది. రేపు సాయంత్రం 6 గంటలనుంచి శనివారం ఉదయం దాకా ఏ ఒక్క టువీలర్....ఫోర్ వీలర్ కాని అంబేద్కర్ సర్కిల్ వైఎస్సార్ సర్కిల్ లోపలోకి వెళ్లేందుకు వీల్లేదనిప్రజలు వాహనదారులు సహకరించాలని సీ.ఐ సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# సైన్స్ ప్రగతి మానవాళి అభివృద్ధికి గీటు రాయి



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 20

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ వారోత్సవాలలోభాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జేవీవి నాయకులు పీవీ దుర్గాప్రసాద్ మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర గురించి జడ్. పి.హెచ్.ఎస్ బురుగడ్డ,కరక్కయలగూడెం పాఠశాలలో విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. డార్విన్ జీవరిణామ సిద్ధాంతాన్ని గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు,ఆర్ శ్రీనివాస్,వీరాస్వామి,మైసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గువారిపల్లి రైతుల సప్లే చానళ్ళులో ఆక్రమణలు తొలగింపు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 20

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లి పంచాయితీ నందు గల సప్లే ఛానల్ నందు ఆరు గ్రామాలకు సంబంధించిన రైతుల కాలువను నీరు పారకుండా గత 15 సంవత్సరాలుగా ఆక్రమించుకొని కాలవను పూడ్చి వేయడం జరిగింది. కాలవ పూడిక తీసి ఆక్రమణదారుల నుంచి రైతులకు రక్షణ కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో పలు దపాలుగా ఆందోళన చేయగా బుధవారం రెవెన్యూ అధికారులు స్పందించి తహసీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ పోలీసుల సహకారంతో కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు .

ఈ సందర్భంగా అధికారులతోనూ రైతులతో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి శంకరన్ మండల కార్యదర్శి మురళి జిల్లా నాయకులు ఓబుల్ రాజు లు మాట్లాడుతూ తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ద్ రైతులకు న్యాయం చేయాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు సహకారంతో పని ప్రారంభించడం మంచి పరిణామం అని చొరవ చూపిన



తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కు సిపిఎం తరపున ధన్యవాదాలు తెలియజేస్తామని తెలిపారు రైతులు అనేక రకాలుగా పోరాటాలు చేసి అలసిపోయారని ఇంకా మన వల్ల కాదని వదిలేయడం జరిగిందని తెలిపారు ఈ సమస్య తెలిసిన వెంటనే సిపిఎం రైతులకు అండగా నిలబడి జిల్లా కలెక్టర్ నుంచి తహసిల్దార్ వరకు అన్ని రకాలుగా ప్రయత్నం చేయడంతో అధికారులు రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు అయినప్పటికీ కొంతమంది ఆక్రమణ దారులు అడ్డుకునే ప్రయత్నం చేసిన అధికారులు లెక్క చేయకుండా పని కొనసాగించడం మంచి పరిణామం అన్నారు రైతులందరూ కూడా ఐక్యంగా ఉండి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలని తెలిపారు రెవెన్యూ రికార్డుల ప్రకారం కాలవ ఇరువైపుల ఆక్రమణకు గురైందని ఉన్న కాలువైన నీరు ప్రవహించే లాగా అందరూ సహకరించాలని కోరారు. కాలవలో నీరు ప్రవహిస్తే ఇరువైపులా పొలాలకు , బోర్లు కు భూగర్భ జలాలు పెరిగే సౌకర్యం ఉంటుందని రైతులు దీనిని ఆలోచించాలని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు ఆక్రమణలకు పూనుకోకుండా అందరికీ ఉపయోగపడే పద్ధతిలో అందరూ సహకరించాలని తెలిపారు. కాలవ ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు అక్కడక్కడ సూచిక బోర్లు ఏర్పాటు చేయాలని సిపిఎం కోరుతున్నది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం మరియు ఆరు గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రక్తదానం

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మరియు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ పొట్టిశ్రీరాములు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మరియు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరము క్రమం తప్పకుండా స్వచ్చందంగా 1 వ సారి మరియు గురువారం 52 వ సారి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం 16000 కు పైగా రక్త దాతలు స్వచ్చందంగా రక్తదానం చేస్తున్నారు. సహజంగా వాతావరణం మారినప్పుడల్లా ప్రజల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైరల్ ఫీవర్స్ వలన రక్తకొరత, ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బంధువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్య క్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమం లో జిల్లా న్యాయవాదులు పూనమల్లి రామకృష్ణ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు. సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరము క్రమం తప్పకుండా స్వచ్చందంగా 1 వ సారి మరియు 20.02.2025 వ తేదీన 52 వ సారి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం 16000 కు పైగా రక్త దాతలు స్వచ్చందంగా రక్తదానం చేస్తున్నారు. సహజంగా వాతావరణం మారినప్పుడల్లా ప్రజల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైరల్ ఫీవర్స్ వలన రక్తకొరత, ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బంధువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్య క్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయవాదులు పూనమల్లి రామకృష్ణ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు.

# రైతుల ప్రయోజనం కొరకే రీ సర్వే ..జిల్లా కలెక్టర్ ఆనంద్

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20

రైతుల ప్రయోజనం కొరకే రీ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాలెం గ్రామంలో గురువారం ప్రభుత్వం తలపెట్టిన రీ సర్వే ప్రాధాన్యత క్రమంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రైతులతో చర్చించారురైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలాలలో రీ సర్వే జరిపినట్లు తెలిపారు. రీ సర్వేలో ముందుగా బౌండరీస్ నిర్ణయించి ఆ తర్వాత రైతుల అభిప్రాయాలు గ్రామసభల నిర్ణయాల ద్వారా భూ కొలతలు నిర్ణయిస్తామని తెలిపారు. సాధ్యమైనంతవరకు రైతుల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని రైతుల సమక్షంలో సర్వే జరుగుతుందన్నారుకోర్టు వివాదాలు కుటుంబ తగాదాలు తప్ప మిగిలినవి పరిష్కారమవుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే ఏడి నాగ శేఖర్ నెల్లూరు డి ఐ ఓ ఎస్ సత్యనారాయణరెడ్డి తహసిల్దార్ టి వి ఎం కృష్ణ ప్రసాద్ ఆర్ ఎస్ డి టి శివప్రసాద్ ఎమ్మెస్ హరినాథ్ ఎమ్మార్వై విద్యాసాగర్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాలెం గ్రామంలో జిల్లా గురువారం ప్రభుత్వం తలపెట్టిన రీ సర్వే



ప్రాధాన్యత క్రమంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులతో చర్చించారుఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలాలలో రీ సర్వే జరిపినట్లు తెలిపారు. రీ సర్వేలో ముందుగా బౌండరీస్ నిర్ణయించి ఆ తర్వాత రైతుల అభిప్రాయాలు గ్రామసభల నిర్ణయాల ద్వారా భూ కొలతలు నిర్ణయిస్తామని తెలిపారు. సాధ్యమైనంతవరకు రైతుల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని రీ సర్వే జరుగుతుందన్నారుకోర్టు వివాదాలు కుటుంబ తగాదాలు తప్ప మిగిలినవి పరిష్కారమవుతాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే ఏడి నాగ శేఖర్ నెల్లూరు డి ఐ ఓ ఎస్ సత్యనారాయణరెడ్డి తహసిల్దార్ టి వి ఎం కృష్ణ ప్రసాద్ ఆర్ ఎస్ డి టి శివప్రసాద్ ఎమ్మెస్ హరినాథ్ ఎమ్మార్వై విద్యాసాగర్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు గురువారం ప్రభుత్వం తలపెట్టిన రీ సర్వే ప్రాధాన్యత క్రమంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులతో చర్చించారుఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలాలలో రీ సర్వే జరిపినట్లు తెలిపారు. రీ సర్వేలో ముందుగా బౌండరీస్ నిర్ణయించి ఆ తర్వాత రైతుల అభిప్రాయాలు గ్రామసభల నిర్ణయాల ద్వారా భూ కొలతలు నిర్ణయిస్తామని తెలిపారు. సాధ్యమైనంతవరకు రైతుల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని రీ సర్వే జరుగుతుందన్నారుకోర్టు వివాదాలు కుటుంబ తగాదాలు తప్ప మిగిలినవి పరిష్కారమ వుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే ఏడి నాగ శేఖర్ నెల్లూరు డి ఐ ఓ ఎస్ సత్యనారాయణరెడ్డి తహసిల్దార్ టి వి ఎం కృష్ణ ప్రసాద్ ఆర్ ఎస్ డి టి శివప్రసాద్ ఎమ్మెస్ హరినాథ్ ఎమ్మార్వై విద్యాసాగర్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు

# విద్యానికేతన్ సంస్థచే విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్ల వితరణ



వి.కోటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 20:-

చిత్తూరు జిల్లా వి.కోట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు విద్యానికేతన్–సీవీఆర్ఎం కళాశాలల యాజమాన్యంచే పరీక్షోపకారాలైన ప్యాడ్లను,పెన్లను అందజేసింది. గురువారం వికోట బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, బంగ్లావూరు,పాముగానిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లను బహుకరిస్తూ మార్చి నెలలో జరుగబోయే పదవ తరగతి పరీక్షల్లో తీసుకోవాల్సిన మెలుకువల గురించి అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ మునిరత్నం , అడ్మిషన్స్ పీఆర్వో తుకారామ్ చక్కగా వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యానికేతన్–సీవీఆర్ఎం సంస్థలలో కార్పోరేట్ స్థాయి కళాశాల విద్యను అతితక్కువ నామమాత్రపు ఫీజులతో అందించనున్నట్లు వారు తెలిపారు. వి.కోట ,బైరెడ్డిపల్లి ,రామకుప్పం , శాంతీపురం ,కుప్పం మండలాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు యాజమాన్యం ఓ ప్రకటనలో తెలియజేశారు. వి.కోట పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థులకు రోజూ సాయంత్రం 8 గంటల వరకు స్టడీ అవర్స్ సైతం నిర్వహించి వారి అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతమైన వికోట నుంచి ప్రతి ఏటా వందలమంది నాణ్యమైన, అత్యున్నత విద్యకోసం తిరుపతి, విజయవాడలకు వెళ్తారని వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించి విద్యను అందిస్తామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి కార్పోరేట్ కళాశాలల్లో లక్షలు పెట్టి చదివినా రాని రాష్ట్ర స్థాయి ర్యాంకులు (యస్మిత మొదటి సంవత్సరం ఎంపిసి 470 కి 465 , సానియా బైపీసీ 440కి 435 )గతంలో విద్యానికేతన్ కు వచ్చాయని పాఠశాల విద్యార్థులకు గుర్తుచేశారు. సివి ఆర్ ఎం కళాశాలలో బాలురకు (ఇంటర్) హాస్టల్ వసతి ,విద్యానికేతన్ కలశాలలో బాలికలకు హాస్టల్ వసతి కలవని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం డా. దామోదర్ రెడ్డి, గణేష్ రెడ్డి, డా.సతీష్ సూచించారు.

# 22 ఛలో నెల్లూరుకార్యక్రమం జయప్రదం చేయాలి



జిల్లా ఆటో యూనియన్ నేత మారు బోయిన రాజా పిలుపు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 20

వరి ధాన్యానికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధర సాధన కోసం అదేవిధంగా మండలంలో కొనుగోలు కేంద్రాలుఏర్పాటుచేయాలంటూ ఫిబ్రవరి నెల 22వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు ఏబీయం గ్రౌండ్ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జరుగు రైతు ప్రదర్శన మరియు ధర్నాలో టి పి గూడూరు మండల రైతులు మరియు ప్రజలు పాల్గొనాలంటూ ఈరోజు నరుకూరు సెంటర్ లో సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రచార కరపత్రాలు పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినటువంటి మద్దతు ధర పుట్టి ఒక్కింటికి 19720 రూపాయలు ధర కన్నా తగ్గించి ఈరోజు మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు.అందువల్ల రైతులు కౌలు రైతులు అపారమైన నష్టాల పాలవుతున్నారు.ప్రభుత్వం తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కన్నా క్వింటాలు ఒక్కింటికి 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం బోనస్ గా ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరకూర్ సెంటర్ ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి వెంకట శేషయ్య కమిటీ సభ్యులు గణేష్, భాష, ఇలియాజ్,, బాబు, సుబ్బయ్య రమణయ్య కామేష్ రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు తులసమ్మ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల ద్వారా విజ్ఞానం కొరకే జ్ఞానజ్యోతి

ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20




అంగన్వాడీల కార్యకర్తల ద్వారా చిన్నారులలోవిద్యపై ఆసక్తి కలిగించేందుకే జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారుఆయన గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి అంగన్వాడి కార్యకర్తల శిక్షణలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ యొక్క ప్రాధాన్యతను కార్యకర్తల బాధ్యతలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు విద్యపై అవగాహన ప్రాథమిక సూత్రాల బోధన తదితర విషయాలపై ఈ శిక్షణకు ప్రాధాన్యత ఉందన్నారు . రెండు విడతలుగా ఆరు రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు మొత్తం 82 మంది అంగన్వాడి టీచర్లకు శిక్షణ పై ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు

# హెూమ్ గార్డ్ యూనిట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా హెూమ్ గార్డ్స్ లకు దర్బార్ నిర్వహించిన కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ .





చిత్తూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి20

కర్నూల్ రేంజ్ హెూమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ హెూమ్ గార్డ్ యూనిట్ల పరిశీలన నిమిత్తం చిత్తూరు విచ్చేసి ఈ రోజు చిత్తూరు ఆర్మ్డ్ రిజర్వు ఆఫీస్ నందు హెూంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించి దర్బార్ పెరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, ఆక్సిస్ బ్యాంకు వారి ప్రయోజనాల గురించి, మరియు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మెడికల్ క్యాంపు నిర్వహణలో అందరు భాగస్వాములై పాల్గొనాలని సూచించారు.చిత్తూరు జిల్లాలో శాంతి భద్రతల కోసం 362 మంది హెూంగార్డ్స్ విధులను నిర్వహిస్తున్నారు. వీరితో పాటు 137 హెూంగార్డ్స్ వివిధ విభాగాల నందు డెప్యుటేషన్ మీద పని చేస్తున్నారని తెలుపుతూ హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హెూంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి. మరియు వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఇదే విధంగా హెూంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి చిత్తూరు జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ పరేడ్ కు తిరుపతి హెూంగార్డు డి.ఎస్పీ చిరంజీవి, ఆర్.ఐ. హెూం గార్డ్స్ చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం - బాలల అభివృద్ధికి తోడ్పడదాం



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ కాళహస్తి లో జరిగే శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం రోజున జరిగే వివాహాలలో బాల్యవివాహాలు జరగకుండా నియంత్రించాలి అన్న సంకల్పంతో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలం గుత్తివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై ర్యాలీ, సమావేశం ఏర్పాటు చేయడం అయినది. ర్యాలీలో బాల్యవివాహాలకు సంబంధించిన నినాదాలు చేస్తూ పురవీధులలో తిరిగి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన కలిగించడం అయినది. తరువాత సమావేశం ఏర్పాటు చేయగా మండల అధికారులైన ఎంఈఓ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పిల్లలు ప్రగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రగతి సంస్థ గత 25 సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతి సంవత్సరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఎప్పటికప్పుడు బాల్య వివాహాల నిర్మూలనకై పనిచేస్తుందని, పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల ఎవరు కూడా బాల్యవాహాలకు గురి కాకూడదు అని, అందరూ బడిలో ఉండి చదువుకొని అభివృద్ధి లోకి రావాలని ఈ బాల్య వివాహ భూతాన్ని తరిమికొట్టాలని బాల్య వివాహాలు లేని సమాజాన్ని చూడాలని విద్యార్థులను కోరడమైనది. సర్పంచ్ మంజుల మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా కృషి చేస్తున్నామని బడికి రాని పిల్లలను బడిలో ఉంచి బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మహిళా సంరక్షణ కార్యదర్శి బాల్యవివాహాల చట్టం గురించి చెప్పడం జరిగింది. హెచ్ఎం పురుషోత్తం మాట్లాడుతూ మా పాఠశాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉంటే వెంటనే స్పందించి నిలుపుదలకు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరం పిల్లలందరూ బాగా చదువుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంది అని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 కి గాని టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పడం జరిగింది. ప్రగతి సంస్థ ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడుపేట క్లస్టర్ కోఆర్డినేటర్ సుభాష్ చంద్రబోస్, సి ఓ రాజేశ్వరి, సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, ఆశా వర్కర్ హంస పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం లలిత ప్రియ హాస్పిటల్ లో క్షతగాత్రులను పరామర్శించినచిర్రి బాలరాజు

కొయ్యలగూడెం ఫిబ్రవరి 20 స్వర్ణ సాగరం



ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదం లో గాయపడిన కొయ్యలగూడెం మండలం కుంతలగూడెం గ్రామ ఎన్ ఆర్ జి ఎస్ 17 మంది కూలీలను పరామర్శించి,వారికి ఎన్డీఏ ప్రభుత్వం తోడుంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది, అలాగే ప్రమాదం ఎలా జరిగింది, ఇప్పుడు మీ ఆరోగ్య పరిస్థితి వెల ఉంది అని వివరాలు కనుక్కొని డాక్టర్ రాజశేఖర్ నీ వారికి సరైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , కార్యదర్శి గడ్డమనుగు రవి ,మండల ప్రెసిడెంట్ రవి , టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శీను , జనసేన మండల నాయకులు కార్యకర్తలు పరామర్శించారు.

# వికలాంగులకు భోజన సదుపాయం

## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**

అన్నదానం అన్ని దానాలు కంటే ప్రధానమైనదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి ఏరియా ఆసుపత్రిలో వికలాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలనకు క్యాంపుకు హాజరైన పెంక్షన్ దారులకు రిటైర్డ్ టీచర్ బసిరెడ్డి పిచ్చి రెడ్డి ఆర్థిక సహాయంతో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదానాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మరియు రిటైర్డ్ టీచర్ బసిరెడ్డి పిచ్చిరెడ్డి చేతులు మీదిగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు కలిగి ఉండడమే కాక వేసవికాలంలో హోటల్ కి వెళ్లి భోజనం చేయలేని రోగులకు, వృద్ధులకు, నిరుపేద ప్రజలకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకరణ విషయమన్నారు. సదరం ధ్రువీ కరణ పత్రాలు పునః పరిశీలనకు వచ్చిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సదరం క్యాంపుకు ప్రత్యేక అధికారి డాక్టర్ ఆంజనేయులు,ఆసుపత్రి సూపర్డెన్టు డాక్టర్ సుబ్బయ్య డాక్టర్ తిరుపతి రెడ్డి, న్యాయవాది షేక్.సుమైర్, ఆర్.ఎం.పి.డాక్టర్ డి.చెంచులు, డాక్టర్ నాయబ్ రసూల్ మదర్ సేవ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**

సచివాలయ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం అమరావతి మైదానంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ, కనిగిరి మున్సిపాలిటీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా మరియు త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. అక్రమ వెంచర్లు లేకుండా చొరవ చూపాలని కూడా ఆయన సూచించారు.మున్సిపాలిటీ అనుమతితో వెంచర్ల లేఔట్లు 30 అడుగుల రోడ్లు, సైడ్ కాలువలు, వీధి దీపాలు వంటి సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. మున్సిపాలిటీకి రుసుము చెల్లించిన తర్వాత పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేలా పార్టీలకు అతీతంగా పన్ను వసూలు చేయాలని అధికారులను ఆయన సూచించారు. సచివాలయం కార్యదర్శులు, సర్వేయర్లు, మహిళా పోలీసులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లకు పలు సూచనలు సలహాలు అందించారు. మున్సిపాలిటీలో ప్రజలకు వేసవి కాలంలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డానియల్ జోసెఫ్, తాహసిల్దార్ ఆకుల వెంకట రవికుమార్, మేనేజర్ ప్రసాద్, టిపిఎస్ చేబ్రోలు సువర్ణ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, సీనియర్ అసిస్టెంట్ పూర్ణిమ, చెన్నకేశవ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులను కట్టుబడి పని చేయాలని కోరారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ జాగ్రత్తగా మరియు నిబద్ధతతో ఉండాలని ఆయన తెలిపారు.



# ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాలు విడుదలకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ

## హర్షం వ్యక్తం చేసిన ఆర్ కె వలి

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 20.**



2024–25వ ఆర్థిక సంవత్సరంలో మసీదులో పనిచేసే ఇమామ్, మౌజన్లకు అందాల్సిన గౌరవ వేతనాల నిధులను విడుదలకు వక్స్ బోర్డ్ మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ కు సూచిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సి ఎస్ పురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వము ఇమామ్, మౌజన్లకు శుభవార్త తెలిపిందని పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వము ముస్లింలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఇమామ్ లకు నెలకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు చొప్పున అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 2014–19 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం లో మసీదులు షాధిఖానాలకు భారీగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే మైనార్టీల కోసం స్వయం ఉపాధి కల్పించుటకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులలో సబ్సిడీ రుణాలు మంజూరు. చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సామాజిక వర్గాలవారీగా కార్పొరేషన్ల ద్వారా సంక్షేమ పథకాలు, గ్రామాలలో అభివృద్ధి చేయు టకు నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వము పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరుకు జారీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు చేరువ చేయడానికి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. ఈ సందర్భంగా ఇమామ్, మౌజాన్లకు గౌరవ వేతనం బకాయిలను మంజూరుకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన ఎన్ డి ఏ కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేషనల్ హైవే పై బైక్ ను ఢీ కొట్టిన కారు





## ప్రమాదంలో ద్విచక్ర వాహనాదారుడు మృతి

### పల్టీలు కొట్టుకుంటూ పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 20.**

పామూరు మండల పరిధిలోని నుచ్చుపొద గ్రామ సమీపము జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందారు పామూరు నుండి కందుకూరు వైపు వెళుతున్న ఫార్చునర్ కారు అలాగే పామూరు వైపు వెళ్తున్న బైకు అదుపుతప్పి ఢీ కొట్టుకోవడంతో బైకుపై వెళుతున్న వ్యక్తి ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందగా కారు పల్టీలు కొడుతూ పొలంలోకి దూసుకెళ్లింది మృతుడు లక్ష్మీ నరసాపురం గ్రామ నివాసి వేముల శ్రీనివాసులుగా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ భీమా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించాలి.

## రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కమీడి వెంకట్రావు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 20.**




వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలంటే పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎమ్మెల్యే లు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పై ఒత్తిడి తీసుకువచ్చి రాబోవు బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండకు 2 వేల కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు కోరారు. వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి బడ్జెట్ సమావేశాల్లో వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో ప్రజలు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వర్షాధారం పై ఆధారపడి సాగు చేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. వెలుగొండ జలాలు వస్తే వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుందని, కూలీలకు పనులు దొరుకుతాయని, ఫ్లోరిన్ రహిత నీరు లభిస్తుందని, తద్వారా వ్యాధుల నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్చి నెలలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో 2 వేల కోట్లు, తదుపరి బడ్జెట్ లో మరో 2 వేల కోట్లు నిధులు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. మండల తహసిల్దార్ డి మంజునాథ్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు అంకేపల్లి వెంకటేశ్వర రెడ్డి, యారవ వెంకటసుబ్బయ్య, జే మోహన్, పామూరి నారాయణ, గుడిపాటి నారాయణ, సిఐటియు నాయకులు ఎస్ తిరుపతి రెడ్డి, అంకమరావు, కెవిపిఎస్ నాయకులు బి జేసురత్నం, రైతులు పాల్గొన్నారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

# కొణికి గ్రామం నుండి శ్రీశైలం కు పాదయాత్ర



## 180 కి.మీ వరకు పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయకులు

**పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**

తెలుగుదేశం పార్టీ కొణికి గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు గుది సీతారామయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గత2024 సంవత్సరం తెలుగుదేశం పార్టీ జాతియా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో కడిగిన ముత్యంలా బాబు విడుదల కావాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పర్చూరు ఎమ్మెల్యే గా ముడో సారి గెలవాలని ఏలూరి సాంబశివరావు అఖండ విజయం సాధించాలని శ్రీశైలం పాదయాత్రగా వెళ్లి మొక్కులు చెల్లిస్తామని మొక్కుకున్న నేపథ్యంలో ఆ మొక్కులు చెల్లించేందుకు శివ మాలధారణ ధరించి కొనికి గ్రామ నుండి శ్రీశైలం వరకు 185 కిమి పాదయాత్ర చేపట్టారు ఈ పాదయాత్రను ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు.

# పుట్టుకతో వచ్చే దివ్యాంగత్వంను నయం చేయవచ్చు

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**



రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దేశాల మేరకు బాలల కొరకు పనిచేసే ప్రభుత్వ శాఖల సహకారంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో ఇంటింటికి తిరిగి చిన్నారుల కు పుట్టుకతో వచ్చిన దివ్యాంగత్వం ను గుర్తించడానికి హనుమతునిపా డు మండలంలోని ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించారు. చిన్న వయసులోనే వచ్చిన దివ్యాంగత్వాన్ని చికిత్స ద్వారా తొలగించవచ్చని చికిత్స అవసరమైన పిల్లలకు ప్రభుత్వ పథకాలు అదేవిధంగా చూడటానికి ఈ సర్వే నిర్వహిస్తున్నారు. అలాగే బాల్య వివాహాల వలన కుటుంబానికి సమాజానికి జరిగే నష్టాలు,అనర్ధాలు గురించి కుటుంబాలకు వివరించారు.బాలల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సి హెచ్ ఓ గౌతమి ఎ ఎన్ ఎం అరుణ కుమారి, దొరసానమ్మ,పారా లీగల్ వాలంటీర్ నవకుమార్,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్త అన్నమ్మ, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఆర్ ఓ ప్లాంటును ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**

కనిగిరి జూనియర్ కళాశాలలో ఉన్న బాలికల ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో ఓ ప్రైవేట్ సంస్థ ఏర్పాటుచేసిన ఆరో ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ బాలికలు చక్కగా మౌలిక వసతులు వినియోగించుకొని విద్యలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పట్టణ అభివృద్ధి, సుందరీకరణ కోసం ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:**



మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బందితో సమీక్షలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ డేనియల్ జోసెఫ్, తహసీల్దార్ రవి శంకర్, మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై 22 న ఒంగోలులో ఏపీటీఎఫ్ ధర్నా




కరపత్రాన్ని ఆవిష్కరించిన సిఎస్పురం మండల ఏపీటీఎఫ్ శాఖ

సి యస్ పురం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20.

ప్రకాశం జిల్లాలోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు డి ఈ ఓ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా ను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సి యస్ పురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏపీటీఎఫ్ సి ఎస్ పురం మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు మరియు సీనియర్ నాయకులు ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయుల వ్యక్తిగత సామూహిక సమస్యల పరిష్కారం కొరకు డీఈఓ కి గత మూడు నెలలుగా అనేక పర్యాయాలు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, కానీ డిఇఓ కార్యాలయ సిబ్బంది సాచివేత ధోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నారని, ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయలేదని అందువల్ల ధర్నాయే పరిష్కారానికి మార్గమని ఆయన తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి జేఎస్ ఆనందబాబు మాట్లాడుతూ తెలుగు పండిట్ల స్టెప్ అప్ కు అవసరమైన సీనియార్టీ లిస్టును ఎన్నిసార్లు అడిగినా ఇంతవరకు డిఇఓ కార్యాలయం విడుదల చేయడం లేదని, అదే విధంగా రెగ్యులరేజెషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు రిలీజ్ చేయలేదని తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలు కూడా పరిష్కారం కాలేదని తెలియజేశారు. ఇంతవరకు సమస్యల పరిష్కారం కాకపోవడం వల్ల 22వ తేదీ శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు ఏపీటీయఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేయాలని తీర్మానించడం జరిగిందని తెలియజేశారు. కావున మండలంలోని ఏపీటీయఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు విరివిగా ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. అప్పటికి సమస్యల పరిష్కారం కానిపక్షంలో నిరవధిక ధర్నాలు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల ఏపీటీఎఫ్ నాయకులు పి మాలకొండయ్య, సి హెచ్ చంద్ర శేఖర్, వై. శ్రీహరి, సుబ్బారెడ్డి, బి శీను, జి రామకృష్ణ, కె చెన్నయ్య, రవీంద్ర, సుబ్బరాయుడు, హమ్మద్, ఇండ్ల ప్రసాద్, జి శ్రీహరి, యన్ వి నారాయణ, జి వి సురేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రభుత్వ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన

ఎంపీడీవో రామారావు

రోళ్ల స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:




ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ మొత్తం సబ్సిడీ లోన్లకు 218 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో భాగంగా గురువారం దరఖాస్తుల పరిశీలనలో 218 మంది లబ్ధిదారులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ రుణాల దరఖాస్తుల పరిశీలన సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ రుణాల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. స్వయం ఉపాధి పనులు చేయూత కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. సబ్సిడీ లోన్ల ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ కూడా ఒక ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం మంచి శుభదాయకమని తెలిపారు. తదుపరి వివిధ బ్యాంకుల మేనేజర్లు ఈ లోన్ల ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం సుఖవంతమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు కు రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించి, నీరు విడుదల చేయాలి

తహాశీల్ధార్ కి రైతుసంఘం వినతి

కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:




పశ్చిమ ప్రకాశం ఆశా జ్యోతి అయిన శ్రీ పూల సుబ్బయ్య వెలు గొండ ప్రాజెక్టు కి ఈసంవత్సరం ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కో ట్లు కేటాయించి , సా గు నీరు విడుదల చేయాలని రైతు స ంఘం జిల్లా ఉపా ధ్యక్షులు పంటా ఏడుకొండల రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కురిచేడు తహాశీల్ధార్ కార్యాలయము వద్ద రైతులతో మాట్లాడుతూ కురిచేడు మండలంలోని 6 గ్రామాలలో 4,000 ఎకరాల సాగుభూమికి పారుదల వెలుగొండ ప్రాజెక్టు డిజైన్ లో ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతానికి వెలుగొండ వలన సాగు,తాగు నీరు రావడం , భూగర్భ జలాలు పెరగడం జరుగుతుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఈ ప్రాజెక్టు వలన ప్రజలకు కలుగుతుందని ఈ లాంటి ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 30 సంవత్సరాలు అయినా వైసిపి,తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు ప్రచారం కోసం, ఓట్లు కోసం ఉపయోగించుకోవడం తప్ప నిధులు కేటాయించి పూర్తి చేసి సాగునీటిని విడుదల చేయాలని చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైన తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహాశీల్ధార్ ని కలసిన వారిలో రైతు నాయకులు పి.రహుంతుల్లా, తాండవ రంగారావు చిరుపల్లి అంజయ్య , సుబ్బయ్య శ్రీనివాసరావు, నాసరయ్య పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామి 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 20.

సిఎస్పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు రంగురంగుల విద్యుత్ దీపాల తో ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేశారు బ్రహ్మోత్సవాల మొదటిరోజు స్వామివారికి వేద పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన, ఋత్విగ్వరణము, రక్షాబంధనం, కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, గణపతి, లక్ష్మీ గణపతి మహా నారాయణ దత్తాత్రేయ హోమములు, లఘుపూర్ణహుతి మహోత్సవాల ప్రారంభ వేడుకలను వైభవంగా అర్చకులు వేద పండితుల సమక్షంలో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. దేవస్థానంలో బ్రహ్మోత్సవ వేడుకలలో పాల్గొన్న భక్తులకు అర్చకులు వేద ఆశీర్వచనంచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి పల్లకి సేవ, గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో గిరిరాజు నరసింహ బాబు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, వైద్యము, స్వామివారిని దర్శించుకొనుటకు క్యూ లైన్ ఏర్పాటు, రాకపోకలకు ట్రాఫిక్ అంతరాయము తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ నారాయణ స్వామి దేవస్థాన ఆవరణలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కటికాల రమేష్, పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనం తీసుకుంటున్న ఆహారంపై దృష్టి పెడితే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలుగుతాం

కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

ఒంగోలు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:





ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ వ్యవసాయ సీజనుకు కార్యాచరణ ప్రణాళిక పై గురువారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, ప్రకృతి సేద్యం, డిఆర్డిఏ అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మారిన జీవన శైలి వలన ఆరోగ్యం దెబ్బ తింటున్నదని, ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావడానికి ఆహారమే ఔషధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వచ్చిన ఉత్పత్తులే దీనికి ముఖ్య ప్రత్యామ్నాయమని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటులో కూడా సౌభాగ్యం, ఆరోగ్యం, సంతోషకరమైన రాష్ట్రం ఆవిష్కరణ లక్ష్యంగా పేర్కొన్నట్లు తెలిపారు. తీసుకుంటున్న ఆహారంపై దృష్టి సారిస్తే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలుగుతామని కలెక్టర్చెప్పారు. ఆర్గానిక్ సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలలో ప్రకృతి సేద్యం కూడా ఒక చర్చనీయ అంశంగా చేర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ స్థలంలో పెరటి సాగు చేసుకోవడంపైనా అవగాహన కల్పించాలన్నారు. రైతులకు శాస్త్రవేత్తల ద్వారా సలహాలు ఇప్పించాలని, అదే విధంగా సాగులో పాటించాల్సిన మెలకువలను మొబైల్ యాప్స్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను, జిల్లా వనరుల కేంద్రం ( డీ.ఆర్.సీ ) ద్వారా అందిస్తున్న సేవలను ప్రకృతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి వివరించారు. ఆర్గానిక్ సాగును, ఈ దిశగా తమ ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ - అనుభవాలను, సాగు చేస్తున్న దేశవాళీ రకాలను పలువురు రైతులు కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డి.ఆర్.డీ.ఏ. పి.డి. నారాయణ, ఆయా శాఖల డి.పి.ఎం.లు, ఏ.ఓ.లు, హెచ్.వో.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యం పై అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

# దళిత మహిళ ఉద్యోగి పై దుర్భసులాడిన టిడిపి నాయకుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20.

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దమ్ము వెంకటేష్ మాట్లాడుతూ వెలిగండ్ల మండలం తాశిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మాసిపోగు రాధ అనే మహిళ ఉద్యోగిని తాశిల్దార్ కార్యాలయంలో సాక్షాత్తు ఎమ్మార్వో ఎదుట టిడిపి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి గెట్టిగా అరిసి ఆమెను భయాందోళనకు గురి చేయటం మంచి పద్ధతి కాదు వెంటనే ఉద్యోగిరాలకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అదేవిధంగా పై అధికారులు నాయకుడి పై తగిన చర్యలు తీసుకోవాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలల కాలంలో కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగుల మీద మాత్రమే మీ యొక్క రాజకీయ ఒత్తిళ్ళ గురిచేస్తూ అధికారులను ఇబ్బంది పెడుతున్నారు. ఇదా మీరు చేస్తున్నటువంటి పరిపాలన ప్రజలకు మీరు ఇచ్చినటువంటి హామీలు పక్కన పెట్టి దళిత ఉద్యోగులపై ఇబ్బందులకు గురి చేయటం మంచి పద్ధతి కాదు కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళా ఉద్యోగునికి తగిన న్యాయం జరగాలని అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ ఉద్యోగులపై ఒత్తిళ్లకు గురిచేసిన వాళ్లపై చర్యలు తీసుకున్న వెంటనే లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలుస్తుంది అని తెలియజేస్తున్నాం.

# నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తాం

తహసిల్దార్ ఎ.వి.రవిశంకర్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20.



నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో కనిగిరి శివారు ప్రాంతం పేరంగుడిపల్లి గ్రామ స్తులను బుధవారం కనిగిరి మండల తాసిల్దార్ రవి శంకర్ తమ సిబ్బందితో ఇల్లు కోల్పోతున్న ఏడు కుటుంబాల వారిని కలిసి మాట్లాడటం జరిగింది వారి గృహాలు పరిశీలించడం జరిగింది గతంలో వారికి నివేసిన పట్టాలు వాటి లేఔట్లు పరిశీలించారు. మీకు అన్ని విధాల ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న ఏడు కుటుంబాల వారు తాసిల్దార్ తో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎంతో వెచ్చించి గృహాలు నిర్మించుకున్నామని వాటిని తొలగిస్తే రోడ్డున పడాల్సి వస్తుందని వారు వాపోయారు మీ స్థితిగతుల గురించి జాయింట్ కలెక్టర్ కి తెలియజేసి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఇండ్లకు తగిన నష్టపరిహారం అందే విధంగా చూస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా నివాస స్థలాలు మంజూరు చేస్తామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ప్రతిపాదనలు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గాయం ప్రసాద్ రెడ్డి సర్వేర్ రమేష్ స్థానిక సర్పంచ్ ఇండ్ల మాలకొండ్రాయుడు ఇండ్ల శ్రీనివాసులు ఇండ్ల శ్రీహరి ఇండ్ల సరస్వతి అంబటి వెంకటయ్య అంబటి నాగరాజు అంబటి వెంకటేశ్వర్లు వెలుగు మల్లేశ్వరి ఇండ్ల ఓంకార్ ఇండ్ల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. మీరు వెంట రైల్వే కాంట్రాక్టర్ ఉన్నారు.

# ఎల్ఐసి లో తక్షణం నియామకాలు చేపట్టాలి



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:

ఎల్ఐసి లో తక్షణం నియామకాలు చేపట్టాలని, అఖిల భారత ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఎల్ఐసి ధర్మవరం శాఖ క్లాస్ 3 ఉద్యోగులు ఒక గంట వాకౌట్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా, సంఘం అధ్యక్షులు సి.ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ యి.రవీంద్ర మాట్లాడుతూ రిటైర్మెంట్ తదితర కారణాల దృష్ట్యా సంస్థలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గడంవలన , పాలసీ దారుల సేవలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. ఎల్ఐసి లో 80 శాతానికి పైగా ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం కు తక్షణమే గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఒక గంట సమ్మెకు మద్దతుగా ఉద్యోగులందరూ సంపూర్ణంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఆనందరావు, పిఎం భాషా, సి.రామన్న, కే.నాగరాజు, కే.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా జరిగిన రుణాల దరఖాస్తుల పరిశీలన

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:



ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలనతో పాటు ఇంటర్వ్యూలు సజావుగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య ,బ్రాహ్మణ, కాపు, మేదర, కుమ్మర, కులాల కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలపై15 మంది బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం ఆన్లైన్లో 1900 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 1172 మంది ఇంటర్వ్యూలకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. విద్యా అర్హత, కుల ధ్రువీకరణ పత్రాలు, బర్త్ సర్టిఫికెట్, తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ఇంటర్వ్యూలు కొనసాగించడం జరిగిందని తెలిపారు. అర్హత లిస్టు త్వరలో బ్యాంకు అధికారులు ప్రకటించబడుతుందని వారు తెలిపారు.

# ఆక్రమణదారులపై భూ కబ్జా కేసు నమోదు చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి సి కేశవరావు

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మరియు మండల పరిధిలో చెరువులు, చెరువు వాగులు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఆక్రమణదారులపై భూకబ్జా కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిసికేశవరావు డిమాండ్ చేశారు. బుధవారం కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద 493 బైబ వాగు ఆక్రమించి పిల్లర్లు వేశారన్నారు. కొత్తూరు పరిధిలోని వాగు వద్ద 538, 540 సర్వే నెంబర్లలో బేస్ మట్టం వేశారని, తుమ్మకుంట పరిధిలో 96 97, 98 సర్వే నెబర్లలో వాగును ఆక్రమించారని తెలిపారు. వెన్నెల అపార్ట్మెంట్ వెనక చెక్ డాం కు అడ్డంగా వాగు ను ఆక్రమించి కట్టడాలు కడుతున్నారని తెలిపారు. శంకవరం పరిధిలో 419 సర్వే నెంబర్ లోని వాగును ఆక్రమించి మట్టి తోలారన్నారు. మంగళిమాన్యంలో 488 సర్వే నెంబరు భూమి ఆక్రమణకు గురైందన్నారు. వృద్ధాశ్రమం వద్ద 191 సర్వే నెంబర్ లో స్టేటస్ కో ఉండగా విద్యుత్ స్తంభాలు వేసారన్నారు. సురా పాపిరెడ్డి నగర్ లో 894, 895 సర్వే నెబర్ లలో ప్రభుత్వ అవసరాల కోసం వదిలిన ఎనిమిది ప్లాట్ లను ఆక్రమించే విక్రయించడం జరిగిందన్నారు. వాగులు వంకలు ఆక్రమణలకు గురి




కవడం ఇటీవల కనిగిరి పట్టణం వరద ముంపుకు గురైందని తెలిపారు. రాబోవు కాలంలో ఆక్రమణలను కట్టడి చేయకపోతే కనిగిరి ప్రమాదాన్ని ఎదుర్కొనాల్సి వస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ సమన్వయ లోపం వలన ఆక్రమణలు పెరిగిపోయాయి అన్నారు. రెవిన్యూ అధికారులు పరిశీలనకే పరిమితమవుతుండగా ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తమకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని ఫలితంగా అధికార ప్రతిపక్ష నాయకులు రియల్ వ్యాపారుల అవతారం ఎత్తి ఆక్రమాలకు తెగబడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేసి అక్రమార్కులపై భూ కబ్జా కేసులను నమోదు చేయాలని లేకుంటే రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమంచే పట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మాలకొండయ్య, ఆర్ ఏడుకొండలు, నరేంద్ర, ఎస్ కే బషీర, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### విద్యా రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని

### పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం మూడవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం చేరుకుంటాఉన్న విద్యార్థులకు ఉండవలసిన తల్లికి వందనంగాని స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ చైతన్య విద్యాసంస్థల తో పాటు అనేక విద్యాసంస్థలలో ప్రతి నిత్యం ఏదో ఒకచోట విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆత్మహత్యల పై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్నటువంటి హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24వ తారీఖు నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. అనంతరం సత్యసాయి జిల్లా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షుడు నందకిషోర్ కార్యదర్శు అకిదనందన్ ఉపాధ్యక్షులను కేశవ నాయకులు ఇమ్రాన్, జస్వంత్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం.











### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.

### ప్రజాభివృద్ధి పనులకు ప్రాధాన్యత - కమిషనర్ ఎన్.మౌర్య

### అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన కౌన్సిల్

**తిరుపతి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, :** తిరుపతి నగర అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. అంతకు ముందు డిప్యూటీ మేయర్ గా ఆర్.సి.మునికృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేటర్లు ఆయన్ను అభినందించారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, అధికారులు హాజరైన కౌన్సిల్ సమావేశంలో ముందు సెక్రటరీ రాధిక బడ్జెట్ ను ప్రవేశపెట్టగా పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మేయర్ శిరీష తో పాటు కొంతమంది కార్పొరేటర్లు సమావేశం నుండి బయట వెళ్ళారు. 12 గంటలకు జరగాల్సిన అజెండా అంశాల సాధారణ సమావేశంకు మేయర్, కార్పొరేటర్లు రాలేదు. తదుపరి సమావేశం నిర్వహించేందుకు తగినంత కోరం సభ్యులు ఉన్నందున, సీనియర్ సభ్యులైన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పేరును డిప్యూటీ మేయర్ మునికృష్ణ ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. దీంతో ఆయనకు మేయర్ హెూదా కల్పించడంతో కౌన్సిల్ అజెండా పై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తిరుపతిలో పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న కొన్ని అనాలోచిత నిర్ణయాల వలన అభివృద్ధి జరగలేదని అన్నారు. ఇకనైనా అధికారులు, కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా సమన్వయంతో తిరుపతి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇటీవల కమిషనర్ మౌర్య స్కావెంజర్స్ కాలనిలో చేసిన అభివృద్ధి పనులు అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు. నగరంలో సుందరీకరణ పనులు బాగా చేస్తున్నారని, రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చామని అన్నారు. సమష్టిగా, సమన్వయంతో పనులు చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ప్రజాభివృద్దే ధ్యేయంగా పనులు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారులు చేసే అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు సహకరించాలని అన్నారు. అభివృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామనీ, వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# సత్యవేడు లో వైసిపి పార్టీని ఏకతాటిపై నడిపించే సత్తా ఉన్న నేత రాజేష్ ...!!

### కే వి బి పురం మండల వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్.

**కెవిబిపురం ఫిబ్రవరి 20 :** సత్యవేడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను కార్యకర్తలను ఏడు మండలాల్లో ఏకతాటిపై నడిపించగల సత్తా ఉన్న నేత సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ అని ఆ పార్టీ సీనియర్ నేత కేవీబీ పురం మండలం వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సమన్వయకర్త నూక తోటి రాజేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని రాజేష్ నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. సందర్భంగా వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో పోటీ చేసి నువ్వా నేనా అంటూ చివరిదాకా పోరాడి ఓట్లతో ఓడిపోయినప్పటికీ ఏమాత్రం వెనుకంజ వేయకుండా పార్టీ అధిష్టానం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అలుపెరగని పోరాటయోధుడు లాగా తిరుగుతూ ప్రతిరోజు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతూ పెద్ద నాయకుడి నుంచి చిన్న కార్యకర్త వరకు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరు పెట్టి పిలిచే అంత పరిచయం ఏర్పరచుకొని ఏ చిన్న కార్యకర్త ఫోన్ చేసినా కూడా వెంటనే ఫోన్ తీసి వారి సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ప్రజలు మరియు కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించి నియోజకవర్గం లో నాయకులను కార్యకర్తలను అందరిని కలుపుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపై నడిపిస్తున్న నూక తోటి రాజేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. 2029 ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గంలో తప్పక గెలుస్తారని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నూక తోటి రాజేష్ అంటే ఏడు మండలాల్లోని ఏ గ్రామంలో వెళ్లిన రాజేష్ పేరు తెలియని వారు లేదని తెలిపారు మంచి మనసున్న నేతను గెలిపించుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకొనుటకు ప్రత్యేకంగా కెవిబిపురం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకొనుటకు కృషి చేస్తామని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

# చిత్తూరులో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ( ఏబీసీ ) ని ప్రారంభించిన :జిల్లా కలెక్టర్



**చిత్తూరు , స్వర్ణసాగరం, ఫిబ్రవరి20**

చిత్తూరులో వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం చిత్తూరు నగరపాలక సంస్థ వాహనాల షెడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర(ఏబీసీ) నీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. రూ.15 లక్షలు కలెక్టర్ ప్రత్యేక నిధులతో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు, వ్యాక్సినేషన్ చేయడానికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు నగరపాలక పరిధిలో సుమారు 7–8 వేల వీధి కుక్కలు ఉన్నట్టు అంచనా ఉందని వీటి జనాభాను నియంత్రించ కుంటే భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున నగరపాలక పరిధిలో రూ.15 లక్షల వ్యయంతో ఏబీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాల్సిన సందర్భంలో తిరుపతిలోని ప్రైవేట్ వైద్యులు, ఎన్జీవోల మీద ఆధార పడాల్సి వచ్చేదని.. ఈ కార్యక్రమం అమలులో జాప్యం జరుగుతున్నందున చిత్తూరు లోనే మొదటిసారిగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాబోయే రెండు ఏళ్లలో సుమారు 5 – 6 వేల కుక్కలకు ఈ కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వాక్సినేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వీధి కుక్కల జనాభాను నియంత్రించవచ్చుని చెప్పారు. ఆపరేషన్లు నిర్వహించడంపై జిల్లాలోని పశు వైద్యులు పదిమందికి రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనీ లచే శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆపరేషన్ల నిర్వహణకు సంబంధించి మొత్తం డేటాను ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ముఖ్యమైన ఇలాంటి మంచి పనులు చేయడంలో కలెక్టర్ ఎంతో ముందుంటారని అభినందించారు. నగరంలో కుక్కల జనాభాను నియంత్రించడం ద్వారా మనుషులకు చాలా మేలు జరుగుతుందన్నారు. నగరపాలక పరిధిలోని అన్ని వార్డులలో నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని వీధి శులకాల జనాభాను నియంత్రించడానికి కృషి చేయాలన్నారు. ఫలితంగా స్థానిక ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏబీసీ కేంద్రంలోని విభాగాలను, ఆపరేషన్ విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జెడి డా.ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏడీ డా.చంద్రశేఖర్, నగరపాలక, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సంఘం నూతన అధ్యక్షులుగా పళ్లెం జనార్ధన్



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 20:** ధర్మవరం పట్టణంలోని ధర్మవరం వినియోగదారుల సంఘం కార్యాలయంలో (ఎమ్మార్వో ఆఫీస్ పక్కన)నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో నూతన కమిటీ అధ్యక్షుడిగా పళ్లెం జనార్ధన్ ను, కార్యదర్శిగా కాకుమాని రవీంద్రబాబును, కోశాధికారిగా ఎన్ సుభాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ వినియోగదారుల సంఘం అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు.

# 125 వింగ్స్ రోగుల కుటుంబాలకు వింగ్స్ సంస్థ నిత్యావసరాలు పంపిణీ :



ప్రాజెక్ట్ మేనేజర్ బాబ్జీ

**ఒంగోలు :ఫిబ్రవరి 20 ఉ:** వింగ్స్ సంస్థ రోగుల 125 కుటుంబాలకు ప్రతీ నెలా అందజేస్తున్నామని ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జీ అన్నారు.ఒంగోలు వింగ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసారు.ప్రెసిడెంట్ చింతపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో బాపట్ల లోని బేతనీ కాలనీ లో ఉన్న 125 కుటుంబాలకు వింగ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జి గురువారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ బాబ్జి మాట్లాడుతూ మా వింగ్స్ సంస్థ నుండి బాపట్ల లో 125 కుటుంబాలకు టి.ఎస్ పురం లో 130 అనాథ చిన్నారులకు కుటుంబాలకు ఒంగోలు లో హెచ్ఐవి క్యాన్సర్ కుష్టు వ్యాధి దివ్యాంగులు 40 కుటుంబాలకు వితంతువులు వృద్ధులకు 20 కుటుంబాలకు వేటపాలెం లో కుష్టు రోగులకు 25 కుటుంబాలకు చిన్నగంజాం లో ఆయా రోగులైన 60 కుటుంబాలకు ప్రతీ నెల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జునరావు బేతనికాలనీ కమిటీ ప్రెసిడెంట్ మూర్తిగని నటరాజ్ పెద్దలు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు



## అలా చేస్తే నన్ను విమర్శించే హక్కు మీకుంది

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఇటీవలే లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ మూవీలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో అభిమానులను అలరించారు. అయితే ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వివాదానికి దారి తీయడంతో కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. అభిమానులు ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేకపోయానని ట్విటర్ వేదికగా వెల్లడించారు. విశ్వక్ సేన్ తన లేఖలో రాస్తూ..'అందరికీ నమస్కారం.. ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతిచ్చిన నా అభిమానులకు.. నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే. కానీ.. ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్.. మాస్ ఏదైనా సరే అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే.. నన్ను విమర్శించే హక్కు మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే' అని రాసుకొచ్చారు. 'అంతేకాకుండా నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు.. నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన నిర్మాతలు, పంపిణీదారులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అలాగే నా కథానాయకులు, దర్శకులు, రచయితలు నాకు వెన్నెముకగా నిలిచి.. నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు.



## తారక్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. నీల్ మొదలెట్టాడు

ఎన్టీఆర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. గతేడాది పూజా కార్యక్రమాలతో ఈ సినిమా మొదలైంది. అయితే ఇప్పటిదాకా సెట్స్ మీదకు వెళ్లలేదు. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలు కాబోతుందని, ఎన్టీఆర్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని, వచ్చే నెల మొదటివారంలో ఎన్టీఆర్ సెట్‌లో అడుగుపెటతారని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

"భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది" అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలు సైతం పంచుకుంది. ఫొటోలో ప్రశాంత్ నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని తెలుస్తోంది. తారక్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా సందడి చేయనుంది. టొవినో థామస్ కీలక పాతలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.



## డాకు మహారాజ్ బ్యూటీకి అన్యాయం? నిజమేంటంటే?

సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు. దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.







## తొలి సినిమానే ప్రయోగం.. యంగ్ డైరెక్టర్ సాహసం!

సాధారణంగా తొలి సినిమా అంటే సేఫ్ జోన్‌లో ఉండేందుకు ట్రెండింగ్ సబ్జెక్ట్‌ను ఎంచుకొని పాత పద్ధతినే ఫాలో అవుతారు నూతన దర్శకులు. కానీ కొద్ది మంది మాత్రమే తొలి సినిమాతోనే ప్రయోగం చేస్తారు. ఆ లిస్ట్‌లోకి యంగ్ డైరెక్టర్ గంగ సప్తశిఖర కూడా వస్తాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి సినిమా 'ది డెవిల్స్ చైర్ జబర్దస్త్ ద్వారా జనాల్లోకి వెళ్లిన అదిరే అభి హీరోగా నటిస్తున్నాడు. ఈ హారర్ సినిమా కోసం అప్డేటెడ్ ఏ ఐ టెక్నాలజీ ఉపయోగించాడట డైరెక్టర్. కాన్సెప్ట్‌తో పాటు మేకింగ్ కూడా డిఫరెంట్‌గా ఉండబోతుందట. గతంలో ఆయన తెరకెక్కించిన షార్ట్ ఫిలిమ్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు పలు అవార్డులను తెచ్చిపెట్టాయి. లిమిటెడ్ బడ్జెట్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ తియ్యగల సత్తా ఉన్న దర్శకుడిగా గుర్తింపు పొందాడు. 'ది డెవిల్స్ చైర్'ని కూడా అదే తరహాలో డిఫరెంట్‌గా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది. హీరోగా నటించిన అభి కూడా దర్శకుడి ప్రతిభపై ప్రశంసలు కురిపించాడు.'ది డెవిల్స్ చైర్ అనే టైటిల్ అన్ని భాషలకు యాప్ట్‌గా ఉంటుంది. మనిషికి ఉండే దురాశ మీదే ఈ చిత్రాన్ని తీశాం. మంచి కాన్సెప్ట్‌తో పాటు మంచి సందేశం ఇచ్చేలా దర్శకుడు గంగ సప్తశిఖర ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఈ చిత్రం అందరినీ భయపెట్టేలా ఉంటుంది' అని అన్నారు. 'ది డెవిల్స్ చైర్'చూసిన ప్రతీ ఒక్కరినీ హంట్ చేస్తుంది. డెవిల్ మీ ఇంటికి వస్తుంది. మంచి కంటెంట్‌తో ఈ చిత్రం రాబోతోంది. కావాల్సినంత డ్రామా, వినోదం ఉంటుంది' అని దర్శకుడు గంగ సప్త శిఖర అన్నారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంతో పాటు %ఔ/హా% అనిర్వేష్ చిత్రానికి కూడా గంగ సప్తశిఖర దర్శకత్వం వహించారు. జబర్దస్త్ రాంప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

## రెహమాన్ ప్లస్సా మైనస్సా



దేశవ్యాప్తంగా సంచలనాత్మక వసూళ్లతో దూసుకుపోతున్న చావా విషయంలో కొంత అసంతృప్తి రేగుతున్న అంశాల్లో ఏఆర్ రెహమాన్ సంగీతం ఒకటి. చాలా ముఖ్యమైన ఎపిసోడ్స్ సరైన రీతిలో ఎలివేట్ అయ్యేలా బిజిఎం ఇవ్వలేకపోయారని మ్యూజిక్ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. మెచ్చుకుంటున్న వాళ్ళు లేకపోలేదు కానీ ఆయన స్థాయి ఇందులో లేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న కామెంట్. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న సినిమాలకు రెహమాన్ బెస్ట్ ఏదని చెప్పుకోవాల్సి వస్తే ముందుగా గుర్తొచ్చేది జోధా అక్బర్. పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ దేనికవే సాటి అనేలా దర్శకుడు అశుతోష్ గోవరికర్ విజన్ ని నిలబెట్టాయి. అంతకు ముందు జుబేదా, కొచ్చాడయన్, మంగళ్ సింగ్, పొన్నియిన్ సెల్వన్, మోహెన్జదారో లాంటి చారిత్రాత్మక సినిమాలకు సంగీతం అందించిన రెహమాన్ దేనికీ అవుట్ స్టాండింగ్ ఆల్బమ్ ఇవ్వలేదనేది ఒక వర్గం వాదన. ది లెజెండ్ అఫ్ భగత్ సింగ్ లాంటి ఒకటి రెండు మాత్రమే కొంత వర్కౌట్ అయ్యాయి. అయినా వింటేజ్ రెహమాన్ మనకు వినిపించి సంవత్సరాలు గడిచిపోతున్న టైంలో చావాకు ఇచ్చింది డీసెంట్ వర్కనే చెప్పాలి. కాకపోతే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా పాటలు లేకపోవడం కొంత నిజమే అయినా మూడు దశాబ్దాల తర్వాత కూడా లెజెండరీ మ్యుజిషియన్ నుంచి ఇంతకన్నా ఆశించడం కరెక్ట్ కాదు. ఇదంతా పక్కనపెడితే ఏఆర్ రెహమాన్ నెక్స్ట్ చేయబోయే సినిమా రామ్ చరణ్ 16. మూడు సాంగ్స్ రికార్డింగ్ కూడా అయిపోయింది. అసలే టాలీవుడ్ స్ట్రెయిట్ సినిమాలకు హిట్ ఇవ్వలేదనే నింద రెహమాన్ మీద ఎప్పటి నుంచో ఉంది. సూపర్ పోలీస్, గ్యాంగ్ మాస్టర్, నాని, నీ మనసు నాకు తెలుసు, కొమరం పులి, సాహసం శ్వాసగా సాగిపో లాంటివన్నీ సోసోగా ఆడాయి. ఏ మాయ చేశావే మాత్రమే హిట్ అయ్యింది.